


నేటి దినపత్రిక
# ఉత్తరాంధ్ర సూర్య
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

గురువారం
3-4-2025
పేజీలు: 18




## ప్రేమించలేదని తల్లీ కూతుళ్లపై కత్తితో దాడి

- తల్లి అక్కడికక్కడే మృతి..
- చావు బతుకుల మధ్య కుమార్తె
- మెరుగైన వైద్యం కోసం కార్పోరేట్ ఆస్పత్రికి తరలింపు
- ప్రేమోన్మాది నవీన్ అరెస్టు
- వరుస హత్య ఘటనలతో ఉలిక్కి పడ్డ విశాఖ
- మధురవాడ కొమ్మాదిలో ఘటన

(విశాఖపట్నం, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్ ) విశాఖలో హత్యలు ఏదో మూల జరుగుతూనే ఉన్నాయి. మహా నగరం ఎంతలా అభివృద్ధి చెందుతుందో అంతే వేగంగా నేర ప్రవృత్తి కూడా తాజాగా పెరుగుతోందనడానికి ఇటీవల కాలంలో జరుగుతున్న హత్యలే కారణంగా చెప్పుకోవచ్చు. ప్రశాంతమైన విశాఖ మహా నగరంలో ఇటీవల కాలంలో వరుసగా మర్డర్లు జరుగుతున్నాయి. ఈ సంస్కృతి విశాఖకు కొత్త కానప్పటికీ వరస సంఘటనలు మాత్రం పోలీసులకు సవాలు విసురుతోంది. నిందితులకు కోర్టులు శిక్షలు విధిస్తున్నప్పటికీ క్షణికావేశంలో జరుగుతున్న సంఘటనలతో నగరం ఉలిక్కిపడుతోంది. తాజాగా ఒకే సంఘటనలో తల్లీ హత్య కాగా ఆమె కూతురు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతోంది. వీరిద్దరినీ ఓ యువకుడు కత్తితో దాడి చేశాడు. ప్రేమను తిరస్కరించిందన్న కోపంతో ఓ ఉన్మాది ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. ఈ ఘటనలో తల్లి మృతి చెందగా కుమార్తె ఓ కార్పోరేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. నగరం ఉలిక్కి పడ్డ ఈ ఘోర ఘటన విశాఖపట్నం మధురవాడ దరి కొమ్మాది స్వయం కృషి నగర్లో బుధవారం ఈ సంఘటన చోటుచేసుకుంది. తన ప్రేమను నిరాకరించిందన్న కారణంతోనే ఆగ్రహానికి గురైన ఓ యువకుడు ఆమెపై దాడికి దిగగా అడ్డొచ్చిన ఆమె తల్లిని దారుణంగా హత్య చేశాడు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు...స్థానికులు అందించిన వివరాలిలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా పుర్లి గ్రామానికి చెందిన నక్కా దీపిక (20) విశాఖపట్నంలో డిగ్రీ చదువుతోంది. కొంతకాలంగా ఓ యువకుడు ఆమెను ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. అయితే దీపిక అతని (తరువాయి 2వ పేజీలో)

## ఐటీ కోసం తర్లువాడలో 200 ఎకరాలు




- 6 నెలల్లో రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు
- మాదాపూర్, గచ్చిబౌలి స్థాయిలో ఆనందపురం అభివృద్ధి
- ఎమ్మెల్యే గంటా

ఆనందపురం ప్రతినిధి, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్: మండలంలోని గంగసాని అగ్రహారం వి.ఎం.ఆర్.డి. అభివృద్ధి చేస్తున్న లే అవుట్ లో ప్లాట్ల ను 6 నెలల్లో రైతులకు అందజేసి ఆదర్శంగా నిలవాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులకు (తరువాయి 2వ పేజీలో)

## పట్టాలు తప్పిన నాగావళి ఎక్స్ ప్రెస్



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 2 , మేజర్ న్యూస్** : నాందేడు నుంచి సంబల్పూర్ వెళుతున్న 20810 నాగవళి ఎక్స్‌ప్రెస్ రైలు మంగళవారం ఉదయం విజయనగరం రైల్వే స్టేషన్ కు 11 గంటల 50 నిముషాలకు చేరుకుంది. 11 గంటల 59 నిమిషాలకు విజయనగరం నుంచి బయలుదేరిన నాగావళి ఎక్స్‌ప్రెస్ కాస్త దూరం లో హౌరా లైన్ - రాయపూర్ లైన్ డివైడ్ దగ్గర రాయిపూర్ లైన్ లో వెళుతున్న ట్రైన్ చివరి రెండు బోగీలు గాడ్ భోగి, జనరల్ బోగీలు (తరువాయి 2వ పేజీలో)

## రెవెన్యూ సేవల్లో జాప్యం ఉండకూడదు

### కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:** రెవిన్యూకు సంబందించిన సేవలలో జాప్యం ఉండకూడదని, సేవలకు సంబంధించిన ధరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంనుండి రెవిన్యూ శాఖకు సంబంధించిన రీసర్వే, మ్యుటేషన్లు, ఇంటిస్థలాలు క్రమబద్దీకరణ, నీటితీరువా వసూలు తదితర అంశాలపై తహశీల్దార్లతో జిల్లా కలెక్టరు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ సమీక్ష నిర్వహిస్తూ రెవిన్యూ సేవలకు సంబంధించిన ధరఖాస్తులపై గడువులోపల చర్యలు తీసుకోవాలని తెలిపారు. రీసర్వే పనులు వేగవంతం చేయాలని తెలిపారు. కొన్ని మండలాలలో ఆటో మ్యుటేషన్లు పెరగడం, ఎక్కువ మ్యుటేషన్లను తిరస్కరించడంపై నివేదిక అందజేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. దీనిపై రెవిన్యూ డివిజినల్ అధికారులు రోజువారీ పర్యవేక్షణచేసి నివేదిక అందించాలని తెలిపారు. అభ్యంతరం లేని ప్రభుత్వ భూములలో తేది.15.10.2019 నాటికి ఇళ్లు కట్టుకొని, ప్రస్తుతం నివాసముంటూ, ఇంటికి సంబంధించిన ఆధార పత్రాలు కలిగి, ఎక్కడా ఇళు లేని వారికి ప్రభుత్వం కల్పించిన క్రమబద్దీకరణ పథకానికి సంబంధించిన



ధరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. కొత్తగా ఇంటి స్థలాలకొరకు ధరఖాస్తు చేసుకొన్నవారికి కేటాయించుటకు ప్రస్తుతం గల లేఅవుట్ లలో అందుబాటులో గల స్థలాల వివరాలు సేకరించి సిద్దంగా ఉంచుకోవాలన్నారు. రీ-సర్వే కు సంబంధించి వివరాలు నమోదు, హద్దులు నిర్ణయం భూయజమానులు సమక్షంలోనే చేయాలని, భూమిలేనివారికి భూమిఉన్నట్లు నమోదు చేసిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయకట్టు భూములకు నీటితీరువా వసూలు చేయాలని, జిల్లాలో సుమారు 17కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని, వారంరోజులలో వసూలుపూర్తి చేయుటకు చర్యలుతీసుకోవాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించి పెండింగు లేకుండా (తరువాయి 2వ పేజీలో)

## ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వద్దు: ఆర్డీవో సత్యవాణి



**చీపురుపల్లి ఏప్రిల్ 2 మేజర్ న్యూస్:** ఎన్నికల విధుల్లో ఎవరూ నిర్లక్ష్యం వహించవద్దని రెవెన్యూ డివిజనల్ అధికారిణి జి వి సత్యవాణి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో చీపురుపల్లి, మెరకముడిదాం మండలాలకు చెందిన బిఎల్ఓ లకు శిక్షణ తరగతులను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె బిఎల్ఓలను ఉద్దేశించి మాట్లాడుతూ బి ఎల్ ఓ లకు వస్తున్న అన్ని రకాల దరఖాస్తులను సకాలంలో పరిష్కరించి పంపించే ఏర్పాటు చేయాలన్నారు. అర్హత గల ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి బూతులు వారీగా ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిశీలించి పరిష్కార దిశగా ఉన్నతాధికారులకు నివేదికను అందజేయాలన్నారు. ఎన్నికల విధులను నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతగా పనిచేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి తహశీల్దార్ ఎన్. రాజారావు, మెరకముడిదాం తహశీల్దార్ అజు రఫీ ఖాన్, ఉప తహశీల్దార్ ఎం హర్షవర్ధని, ఎన్నికల సిబ్బంది, బిఎల్వోలు పాల్గొన్నారు.

## నెల్లిమర్ల ఎస్ఐ సతీష్‌ని అభినందించిన ఎస్పీ వకుల్ జిందాల్




**నెల్లిమర్ల, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల పోలీసుస్టేషన్ ఎస్ఐ సతీష్ కి జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు. విజయనగరం ఎస్పీ కార్యాలయంలో బుధవారం సతీష్ కి ప్రశంసా పత్రం అందజేశారు. మండల ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి అంకితభావంతో విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖ కి మంచి పేరు తెచ్చేవిధంగా విధులు నిర్వహించినందుకు ఎస్పీ సతీష్ ని అభినందించి ప్రశంసాపత్రం అందించారు.

## వార్షిక రుణ జీవనోపాదుల ప్రణాళిక పై విఓఏలకి శిక్షణ




**లక్కవరపుకోట, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:** వార్షిక రుణ మరియు జీవనోపాదుల ప్రణాళికల తయారీపై మండలములోని వి ఓ ఏ ఎన్యూ మరేటర్స్ కి మూడు రోజులపాటు రోజుకు 12 గ్రామ సంఘాలు చొప్పున శిక్షణ కార్యక్రమం బుధవారం వెలుగు కేంద్రం లో ఏపీఎం శ్రీనివాసరావు ఆధ్వర్యములో ప్రారంభం అయినది ఈ సందర్భంగా ఏపీ ఎం మాట్లాడుతూ ఇంతవరకు మహిళలు తీసుకొన్న రుణాలు వారి అభివృద్ధి కార్యక్రమాలు రాబోయే కాలంలో వారు చేస్తున్న జీవనోపాధి కార్యక్రమం ఏంటి వాటి ఎటువంటి ఫైనాన్షియల్ సపోర్ట్ కావాలి అను విషయంపై సర్వే చేయుటకు ఎనిమిది ఎస్ ఎచ్ జి లకు ఒక కన్యుమరేటర్ను ఎంపిక చేసి వారి యొక్క జీవనోపాదులను వినియోగ అవసరాలను తెలుసుకొని సర్వే చేయుటకు ఈరోజు 12 గ్రామ సంఘాలకు సంబంధించిన ఎన్యూ మరేటర్స్ కు శిక్షణ ఇవ్వడం జరిగినది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీఎం జి శ్రీనివాసరావు కార్యక్రమం పర్యవేక్షకులు ఏపీఎం ఎస్ వి ఈ పీ అనురాధ, మండల సమైక్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, సీసీలు సన్యాసినాయుడు, సత్యం, %జఖ్యం% లు, ఎన్యూమారేటర్స్ పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## ప్రేమించలేదని తల్లీ కూతుళ్లపై కత్తితో దాడి

ప్రేమను తిరస్కరించింది. దీంతో కక్ష పెంచుకున్న ఆ యువకుడు ఆమె ఇంట్లోకి చొరబడి కత్తితో దాడి చేశాడు. కూతురిపై జరుగుతున్న దాడిని అడ్డుకోబోయిన తల్లి నక్కా లక్ష్మి (43)ని విచక్షణా రహితంగా నరకడంతో ఘటనాస్థలంలోనే ఆమె మృతి చెందింది. తీవ్ర గాయాలపాల్యెన దీపికను స్థానికులు సమీపంలో ఉన్న గాయత్రి ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు గురిచేసింది. మధురవాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**ప్రేమోన్మాదిని అరెస్టు చేయండి..!: హెూంమంత్రి అనిత**

మధురవాడ ఘటనపై విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీతో హెూంమంత్రి అనిత ఫోన్‌లో మాట్లాడారు. బాధితురాలు నక్క దివ్య ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన అనంతరం బాధితురాలు దివ్యకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రేమోన్మాదిని త్వరగా గాలించి పట్టుకుని కఠినంగా శిక్షించాలన్నారు. దివ్య తల్లి లక్ష్మి మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తల్లి కూతురి గొంతు కోసిన ప్రేమోన్మాదిని వెంటనే అరెస్టు కఠినంగా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాలకొండ మండలం పుర్లి గ్రామానికి చెందిన నక్క దీపిక, మృతురాలు లక్ష్మీ గత కొంతకాలంగా కుటుంబ సభ్యులతో కొమ్మాది స్వయంకృషి నగర్ లో నివాసం ఉంటున్నారని తెలిపారు.

**మూడు గంటల్లో నిందితుడు నవీన్ అరెస్టు: జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

మధురవాడ హత్యకు కారణమైన నవీన్‌ను మూడు గంటల్లోనే అరెస్టు చేశామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మీడియాతో చెప్పారు. ప్రేమ పేరుతో నవీన్ అనే యువకుడు నక్కా దీపికను వేధించడం...ప్రేమ పేరుతో నిరంతరం వెంటపడడం...ఆమె పెళ్ళికి అంగీకరించక పోవటంతో హత్య చేసినట్లు సమాచారం ఉందన్నారు. మహిళల రక్షణ పట్ల మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని...ఘటన జరిగిన వెంటనే జిల్లా ఇన్చార్జి మంత్రిగా నేను, హెూంమంత్రి సీపీతో మాట్లాడి చర్యలకు ఆదేశించామన్నారు. ఈ ఘటనను సీఎం స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, దాడిలో గాయపడిన యువతికి కార్పొరేట్ హాస్పటల్లో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. గత 5 ఏళ్ల వైసిపి పాలనలో మహిళలపై దాడులు దౌర్జన్యాలు, అఘాయిత్యాలు నిత్య కృత్యమయ్యాయని, లేని దిశ చట్టంతో మహిళలను మోసం చేసింది మీరు కాదా జగన్ అంటూ ప్రశ్నించారు. మీకు చేతనైతే సలహాలు ఇవ్వాలి తప్ప విమర్శలు చేయడం సరికాదు ...మహిళల రక్షణ, భద్రత అంశాల్లో మా ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదన్నారు.

## రెవెన్యూ సేవల్లో జాప్యం ఉండకూడదు

వెంటనే కోర్టులలో కౌంటర్లు దాఖలుచేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. సమాచార హక్కుచట్టం ద్వారా వచ్చే ధరఖాస్తులకు మీ దగ్గర గల సమాచారాన్ని వెంటనే గడువులోపల అందించాలన్నారు. పదవీ విరమణ చేయుచున్న ఉద్యోగులకు సంబంధించిన పెన్షను ప్రపోజల్స్ ముందుగానే పంపించాలని, వారికి అందించవలసిన ఆర్థిక ప్రయోజనాలను పదవీవిరమణ రోజునే అందించి, గౌరవప్రదంగా సాగనంపేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చాలని, అందుకుగాను నాటుసారా కు సంబంధించిన సమాచారాన్ని గ్రామ అధికారులు ఎక్సైజ్ శాఖకు అందించాలని, ఎక్సైజ్ శాఖ వారు దాడులు చేసినప్పుడు వారికి సహకరించాలని తెలిపారు. నాటు సారా తయారీ, రవాణా విక్రయాలు చేస్తూ, తరచూ నేరం చేసేవారిపై బైండోవరు చేయునపుడు కఠినంగా వ్యవహరించాలన్నారు.ముఖ్యమంత్రి వారి ఆదేశాల ప్రకారం ఉచిత విద్యుత్ పొందుతున్న ఎస్.సి., ఎస్.టి. వినియోగదారులకు ఉచిత కరెంటు అందించుటకు వారి ఇంటిపై సోలారు యూనిట్లు ఏర్పాటు చేయాలని, స్థలంలభ్యత లేని వారికి సరఫరాచేయుటకు ఎపిఇపిడిసిఎల్ ద్వారా సోలారు యూనిట్ ఏర్పాటుకు కనీసం 50 సెంట్లు ఉండేవిధంగా భూమిని గుర్తించి వివరాలు అందించాలని తెలిపారు. అందుకుగాను లేఅవుట్ లలో సామాజిక అవసరాలకు విడిచిపెట్టిన స్థలాలను కూడా పరిశీలించాలని జిల్లా కలెక్టరు పేర్కొన్నారు.జాయింటు కలెక్టరు ఎమ్.జాహ్నవి మాట్లాడుతూ రెండవ విడత రీసర్వే చేపడుతున్న గ్రామాలలో గ్రామసభలు నిర్వహించాలని, రీ సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముందుగా భూయజమానులకు నోటీసులు అందజేయాలని తెలిపారు. సర్వేకు అదనపు సిబ్బంది అవసరమైతే కేటాయించడం జరుగుతుందని తెలిపారు. వార్తాపత్రికలలో వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే చర్యలు తీసుకొని, నివేదికను అందజేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, సర్వే లేండు రికార్డ్సు సహాయ సంచాలకులు గోపాలకృష్ణ, కె.కె.ఆర్.సి. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి, జిల్లా పౌర సరఫరాల అధికారి కె.వి.ఎల్.ఎన్. మూర్తి, ఆర్.డి.ఒ.లు, కలెక్టరు కార్యాలయ సూపరింటెండెంట్ లు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## 6 నెలల్లో రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు



సూచించారు. వి.ఎం.ఆర్.డి.ఎ. అభివృద్ధి చేయనున్న గంగసాని అగ్రహారం లే అవుట్ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 9 ఏళ్ల నుంచి పెండింగ్ లో ఉన్న రైతుల సమస్యకు రెండు రోజుల్లో పరిష్కారం చూపించామని తెలిపారు. 2016 లో వి.ఎం.ఆర్.డి.ఎ. సేకరించిన 245 ఎకరాల్లో మొదటి విడతగా రైతుల కోసం 85 ఎకరాల్లో అన్ని హంగులతో లే అవుట్ తయారవుతుందన్నారు. ఎన్నికల ప్రచారానికి రామవరం వచ్చినప్పుడు వి.ఎం.ఆర్.డి.ఎ. తీసుకున్న భూముల సమస్య, జాతీయ రహదారి నుంచి 80 అడుగుల రోడ్డు కావాలని అడిగారని, ఇక్కడి ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ ఈ రెండు హామీలను తీర్చడం ఆనందంగా ఉందని తెలిపారు.

**తర్లువాడలో 15 వేల మంది యువతకు ఉపాధి**

10 వేల నుంచి 15 వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఐటీ పరిశ్రమను తర్లువాడ సమీపంలోని 200 ఎకరాల్లో అభివృద్ధి చేయనున్నట్టు గంటా చెప్పారు. ఇప్పటికే భూ సేకరణ పనులు ప్రారంభమయ్యాయని ఆయన వెల్లడించారు. హైదరాబాద్ లోని మాదాపూర్, గచ్చిబౌలి మాదిరిగా విశాఖలో ఆనందపురం ప్రాంతం శరవేగంతో అభివృద్ధి చెందుతుందన్నారు. గత ఎన్నికల్లో 93 వేల మెజారిటీ ఇచ్చిన భీమిలి ప్రజల రుణాన్ని అభివృద్ధి చేసి తీర్చుకుంటానని పేర్కొన్నారు. 8 వేల జీతం కోసం ఈ ప్రాంత మహిళలు 25 నుంచి 30 కిలో మీటర్ల దూరంలోని పారిశ్రామిక ప్రాంతానికి వెళ్తున్నారని, పరిశ్రమలు ఇక్కడ అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత మహిళలకు మెరుగైన ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ విశ్వనాథన్ మాట్లాడుతూ భూములిచ్చిన రైతులకు నెల రోజుల్లో ఎల్.పి.ఓ.సి.లు ఇస్తామని, ఆ తర్వాత 20 రోజులకు ప్లాట్లు రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ ప్రణవ్ గోపాల్, మాజీ ఎమ్మెల్యే కర్రి సీతా రామ్, బీజేపీ భీమిలి ఇంచార్జ్ రామానాయుడు, రామవరం సర్పంచ్ ఎర్ర రాజు, కె.శ్రీకాంత్ వర్మ, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలు తప్పిన నాగవళి ఎక్స్‌ప్రెస్

పట్టాలు తప్పడంతో జనరల్ భోగీ ఈ రెండింటి మధ్య ఇరుక్కుగా గాడ్ భోగి పూర్తిగా హౌరా లైన్ వైపు వెళ్ళిపోయింది. వెనుక గార్డు వైపు ఉన్న రెండు భోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఘటనలో ఎవ్వరికీ ఎలాంటి గాయాలుకాకపోవడంతో అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే రైల్వే అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆ రెండు భోగీల్లో ఉన్న వారిని అదే ట్రైన్ లో ఎక్కించి రెండు భోగీలను అక్కడే పక్కకు విడిచిపెట్టారు, మిగతా భోగీలతో ఉన్న ట్రైన్‌ను 1 గంట 59 నిమిషాలకు పంపడం జరిగింది. రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు.

# కోట్ల రూపాయలు విలువ చేసే సీబీఎం గర్ల్స్ హైస్కూల్‌పై పెద్దల కన్ను: అప్పన్న




**బొబ్బిలి, ఏప్రిల్ 02: మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణంలో ఉన్నటువంటి వందేళ్ళ చరిత్ర కలిగిన. కోట్లు రూపాయలు విలువచేసే సిబిఎం గర్ల్స్ స్కూల్ భూమిపై కొంతమంది పెద్దల కన్ను పడిందని. ఎన్ని తప్పుడు మార్గాలు ద్వారానైనా సిబిఎం స్కూల్ ను సొంతం చేసుకోవడానికి కొంతమంది పెద్దలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని. అటువంటి ప్రయత్నాలు కొనసాగవని. సిబిఎం స్కూలును కాపాడేంతవరకు అఖిలభారత విద్యార్థి యువజన సంఘాలు ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో దశలవారి పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కోట అప్పన్న ఏఐఎస్ఎఫ్ బొబ్బిలి డివిజన్ కార్యదర్శి వి. శ్రావణ్ కుమార్ తెలిపారు. సిబిఎం అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేసి స్కూల్ గుర్తింపు రెన్యువల్ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి యువజన సంఘాలు బొబ్బిలి పట్టణంలో ఉన్నటువంటి కామ్రేడ్ గంటి ప్రసాదం స్మారక భవనంలో పత్రిక ప్రకటనలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కోట అప్పన్న, ఏఐఎస్ఎఫ్ బొబ్బిలిడివిజన్ కార్యదర్శి వి. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ స్కూల్ కరస్పాండెంట్ అయినటువంటి రత్నకుమార్ తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి కారు చౌకగా అమ్మడం దుర్మార్గమని ఇది ముమ్మాటికి ఇది విద్యార్థులకు తీరని అన్యాయమని దీనిపై స్థానిక శాసనసభ్యులు బేబీ నాయన . మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు జరిపి స్కూలును అమ్మిన వారి పైన కొన్న వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

సిబిఎం స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేసి పేద పిల్లలకు న్యాయం చేయాలని గత నాలుగు నెలలుగా పలు ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఈ సందర్భంగా ప్రశ్నించారు. పేద విద్యార్థులకు అన్యాయం జరిగితే భవిష్యత్తులో ఉద్యమాలను ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఎం.. శేఖర్, ఆర్.గణపతి, ఎం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి: మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి



**బొబ్బిలి, ఏప్రిల్ 02 మేజర్ న్యూస్:** పురపాలక కార్యాలయం లో వాల్వ్ ఆపరేటర్లు, పైప్ లైన్ ఫిట్టర్, అన్ని వార్డు సచివాలయాల ఎమినిటీ సెక్రటరీలు, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారితో రానున్న వేసవికాలం దృష్ట్యా తీసుకోవలసిన ముందస్తు వేసవి నివారణ చర్యలు పై మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణ పరిధిలో తాగునీటి సరఫరా చేయు వేళలలో సంబంధిత వార్డు ఎమినిటీ సెక్రటరీ, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్( త్రాగునీటి సరఫరా) మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారు ఫీల్డ్ విజిట్ చేసి త్రాగునీటి నమూనాలు సేకరించి ప్రమాణాలకు లోబడి నీటి సరఫరా జరుగుతున్నది లేనిది పరీక్షించవలెను భోజరాజ పురం ప్రధాన నీటి సరఫరా కేంద్రం వద్ద ఇన్ఫిల్ట్రేషన్ బావులకు చేయించవలసిన మరమ్మతులు మరియు ఇతర ఎలక్ట్రిఫికేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికన చేయించాలి తెలిపారు. పట్టణ పరిధిలో త్రాగునీటి సరఫరా జరుగుతున్నప్పుడు ఏవైనా లీకులను గుర్తించినట్లయితే వాటిని వెంటనే అరికట్టి నీరు వృధాగా పోకుండా చూడాలని చెప్పారు. మంచినీటి కుళాయిల వద్ద అవసరమైన మరమ్మతులు చేయించి, కుళాయి హెడ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పట్టణ పరిధిలో ఉన్న బోర్ వేల్స్ పరిశీలించి మరమ్మతులు చేయించి త్వరితగతిన పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. పట్టణ పరిధిలో ఉన్న పైలెట్ వాటర్ సప్లై స్కీములను పరిశీలించి వాటికి అవసరమైన మరమ్మతులు చేయించి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని తెలియజేశారు. పట్టణ పరిధిలో నీటిని వృధా చేయరాదని, త్రాగునీరు పట్టుకున్న తర్వాత కుళాయి హెడ్లను బిగించి నీటిని పొదుపు చేయాలని మైక్ అనౌన్స్మెంట్ల ద్వారా ప్రజలకు తెలియజేయాలి. పట్టణ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించి త్వరితగతిన పూర్తి చేసి, ఇంకనూ టెండర్లు పిలవాల్సిన వాటికి వెంటనే టెండర్లు పిలిచేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. పట్టణ పరిధిలో జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలు వేసవి తాపానికి గురికాకుండా చూడాలని ఆదేశించారు.

## క్రమశిక్షణతో ఉన్నత విద్యలను అభ్యసించాలి



**చీపురుపల్లి ఏప్రిల్ 2 మేజర్ న్యూస్:** పాఠశాల విద్యనుంచి ఉన్నత విద్యకు వెళ్లిన తర్వాత ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె చంద్రశేఖర్ కుమార్ సూచించారు. పాఠశాల ప్రాంగణంలో 10వ తరగతి విద్యార్థులకు సంబంధించి వీడ్కోల్ కార్యక్రమాన్ని తొమ్మిదవ తరగతి విద్యార్థులు బుధవారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి ఫలితాలు తర్వాతే విద్యార్థులు వారి భవిష్యత్తుకు నిర్ణయం తీసుకొని ఉన్నత చదువులను అభ్యసించాల్సి ఉంటుందన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. వీడ్కోల్ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎన్ సీ సీ అధికారి మామిడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ కార్పొరేషన్ లోన్స్‌కు 285 మంది హాజరు



**మెరకముడిదాం ఏప్రిల్ 2 మేజర్ న్యూస్:** జిల్లా బీసీ కార్పొరేషన్ రుణాలకు మండలం నుంచి 343 దరఖాస్తులు రాగా బుధవారం జరిగిన బ్యాంకర్ల ఇంటర్వ్యూలకు 285 మంది లబ్ధిదారులు హాజరైనట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది. ఈ ఇంటర్వ్యూలకు గర్భాం , వెదుళ్లవలస, ఉత్తరావల్లి, మెరకముడిదాం గ్రామీణ బ్యాంక్ ప్రతినిధులు, పెరిమాళి ఐఓబి ప్రతినిధి తో పాటు చీపురుపల్లి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ప్రతినిధి ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. బుధవారం జరిగిన ఇంటర్వ్యూలో కేవలం దరఖాస్తుదారుల నుండి సర్టిఫికెట్ లు వెరిఫికేషన్ మాత్రమే బ్యాంకర్లు చేసినట్లు తెలియవచ్చింది. తదనంతరం మండల పరిషత్ కార్యాలయం అధికారులు బ్యాంకుల వారీగా ఏ బ్యాంకుకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయో! ఆయా బ్యాంకులకు దరఖాస్తుదారుల సమాచారంను వారం రోజుల్లోగా పంపించనున్నట్లు సమాచారం. మండల పరిషత్ కార్యాలయం నుండి బ్యాంకులకు వెళ్లిన దరఖాస్తుల్లో బ్యాంకర్లు ఫైనల్ గా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు సమాచారం. ఈ దరఖాస్తుల పరిశీలన మండల పరిషత్ కార్యాలయం నుండి మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి సుధాకర్ పట్నాయక్ పంచాయతీ విస్తరణ అధికారి ఇద్దెబోని. విశ్వనాథం తో పాటు 29 గ్రామ పంచాయతీల నుండి పంచాయతీ వెల్ఫేర్లు పాల్గొన్నారు.

## నేడు జిల్లాకు స్పీకర్ అయ్యన్న పాత్రుడు రాక



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 02 , మేజర్ న్యూస్ :** రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నేడు జిల్లాలో పర్యటించనున్నారు. విశాఖపట్నం రామ్‌నగర్‌లోని ఆయన స్వగృహం నుంచి ఉదయం 6 గంటలకు బయలుదేరి, 7.45కి రామభద్రాపురం మండలం బూసాయవలస గ్రామానికి చేరుకుంటారు. గ్రామంలో జరిగే ఒక వివాహ వేడుకలో పాల్గొన్న అనంతరం, అక్కడినుంచి ఉదయం 8.30కి బయలుదేరి తమ స్వస్థలం నర్సీపట్నం చేరుకుంటారు.

## ప్రభుత్వ విప్ జగదీశ్వరికి ఘన స్వాగతం



**గరుగుబిల్లి,ఏప్రిల్ 2,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ మండల స్థాయి విస్తృతస్థాయి సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి తెలుగు దేశం పార్టీ నాయకులు బుధవారం ఘనంగా స్వాగతం పలికారు. ఈమేరకు మండల కేంద్రానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయ కులు ఎడ్ల శ్రీనివాసరావు, నల్ల తిరుపతినాయుడు, కోట్ల స్వామి నాయుడు,తదితరులు పుష్ప గుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఈసందర్భంగా పలు సమ స్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ విప్ జగదీశ్వరికి తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీను వాసరావు,తిరుపతినాయుడులు, వినతులు అందజేశారు.

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి



**బాడంగి, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలన్నీ అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీసెల్ జనరల్ సెక్రెటరీ, గజరాయిని వలస ఎంపిటిసి పాలవలస గౌరు అన్నారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో సిసి రోడ్లు, గ్రామాలను అనుసంధానం చేస్తూ రహదారులు తదితర అభివృద్ధి పనులు తో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేస్తుందని ఆయన అన్నారు మండలానికి ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి పనులలోఏరుకల పాకల గ్రామంలో సుమారుగా 5 లక్షల రూపాయలతో నూతనంగా రెండు సిసి రోడ్లను ఎమ్మెల్యే బేబీ నాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు లు పెద్ద మనసు చేసుకొని పనులను నిర్మాణం కోసం ఇచ్చారని దానిని సకాలంలో నాణ్యత గా నిర్మించడం జరిగిందని ఆయన అన్నారు పనులు కేటాయించినందుకు వారికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## బాడంగి హైస్కూల్లో ఘనంగా ప్రపంచ ఆటిజం దినోత్సవం




**బాడంగి, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం కె ఈశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ ఆటిజం దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రత్యేక ఉపాధ్యాయుడు ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రతీ ఏడాది ఏప్రిల్ 2న ఆటిజంపై ప్రజలలో అవగాహన కోసం ప్రపంచ వ్యాప్తంగా ఆటిజం దినోత్సవం జరుపుతున్నారని ఆటిజం అనేది వ్యాధికాదు అది ఒక మానసికస్థితి వీరిలో కమ్యూనికషన్ సమస్యలు,ఒంటరితనం ఎక్కువగా ఉంటుందని ఈ ఆటిజం స్థితి రావటానికి సరైన కారణాలను కనుగొనలేదని ఆటిజానికి కచ్చితమైన చికిత్స అంటూ ఏమీ లేదు. అయితే ప్రతి ఒక్కరికి వారి లక్షణాలను బట్టి ఆక్యుపేషనల్ థెరపీ, స్పీచ్ థెరపీ వలన కొంతవరకు పిల్లలకు మానసిక సమస్యలనుండి దూరం చేయొచ్చని పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు సాధారణ విద్యార్థులు అన్ని కార్యక్రమాలలో సాయపడాలని,పాఠశాలలో కూడా దివ్యాంగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వారి తో పాటు ఉపాధ్యాయులు డి.రమేష్, సత్యన్నారాయణ,గోవింద శంకరరావు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ హెవీ డ్రైవింగ్ శిక్షణ ప్రారంభం

**విజయనగరం టౌన్ , ఏప్రిల్ 2 , మేజర్ న్యూస్ :**విజయనగరం ఆర్టిసి గ్యారేజ్ వద్ద ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం డ్రైవింగ్ స్కూల్ ఆధ్వర్యంలో 21 వ బ్యాచ్ అభ్యర్థులకు హెవీ డ్రైవింగ్ శిక్షణ తరగతులు ప్రజా రవాణా అధికారి అప్పలనారాయణ బుధవారం ప్రారంభించారు. లైట్ వెహికల్ లైసెన్స్ ఒక సంవత్సరం అనుభవం కలిగి 21 సం నిండిన వారు ఈ వెహికల్ లైసెన్స్ డ్రైవింగ్ ట్రైనింగ్ కు అర్హులు. మొత్తము శిక్షణ 40 రోజుల పాటు వుంటుంది. ఈ డ్రైవింగ్ స్కూల్ ద్వారా శిక్షణ పొందిన యువకులు వివిధ సంస్థల్లో ఉపాధి కలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ మేనేజర్ వరలక్ష్మి, డిపో మేనేజర్ శ్రీనివాసరావు, డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవ అలవర్చుకోవాలి



**నెల్లిమర్ల, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:** విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవ అలవర్చుకోవాలని హెచ్ ఎం శారదా చెప్పారు. నెల్లిమర్ల బాలికోన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం లెప్రసి బాధితుల అంగవైకల్యం నివారణకు రూ.99 05 విరాళం అందించారు. ఈ మొత్తాన్ని లెప్రా సొసైటీ ఫండ్రైసింగ్ ఎక్జిక్యూటివ్ లెంక రమణకు హెచ్ఎం శారదా అందజేశారు. హెచ్ ఎం మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులకు సహాయ సహకారాలు అందించించడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. వారిపై వివక్ష చూపకుండా ప్రేమతో ఆదరించాలని చెప్పారు. లెంక రమణ మాట్లాడుతూ జిల్లాలో లెప్రా సొసైటీ జిల్లా ప్రభుత్వ మహారాజ ఆసుపత్రిలో జిల్లా కుష్ఠ నివారణ అధికారి సహకారంతో బాధితులకు అంగవైకల్యం నివారణకు రిఫరెల్ సెంటర్ ద్వారా సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా కుష్ఠువ్యాధి బాధితులకు ఉచితంగా ప్రత్యేక పాదరక్షలు, సెల్ఫ్ కేర్ కిట్లు, ఫిజియోథెరపీ సేవలు అందించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా దాతలు నుండి విరాళాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలి



**నెల్లిమర్ల, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:** అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు కోరారు. ఈమేరకు నెల్లిమర్ల మండలం కొండగుంపాం కార్యదర్శి లెంక తౌడుకి బుధవారం వినతిపత్రం అందించారు. వితంతు పింఛన్ల కోసం ఏడాది క్రితం దరఖాస్తు చేసుకున్నా మంజూరు కాలేదని చెప్పారు. అర్హులైన వితంతువులు, వృద్ధులకు పింఛన్ల మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి పురం అప్పారావు, సిపిఐ నాయకులు పోలిపల్లి సూరి, మొయిద తవిటి నాయుడు పాల్గొన్నారు.




## మెరకముడిదాం భవిత సెంటర్లో ఆటిజం డే సెలబ్రేషన్స్



**మెరకముడిదాం ఏప్రిల్ 2 మేజర్ న్యూస్:** ప్రపంచ "ఆటిజం దినోత్సవం"సందర్భంగా మెరకముడిదాం ఎలిమెంటరీ పాఠశాలలో గల భవిత సెంటర్లో ఆటిజం దినోత్సవంను మండల విద్యాశాఖ అధికారి టి.ధర్మ శ్రీను ముఖ్యఅతిథిగా హాజరై, భవిత సెంటర్ నిర్వాహకులతో కలిసి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి 2 ధర్మశ్రీను ఆటిజం పిల్లలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పిల్లలకు సోషల్ స్కిల్స్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ ను నేర్పించాలని కోరారు. అలాగే పిల్లలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని భవిత సెంటర్ నిర్వాహకులకు సూచించారు. ఆటిజం పిల్లల భవిష్యత్తుకు భవిత సెంటర్లు భరోసా ఇచ్చే సెంటర్లుగా నిలుస్తున్నాయని అన్నారు. వయస్సుకు తగ్గట్టు పిల్లలలో రావాల్సిన మానసిక పరమైన ఎదుగుదల రాకుండా ఉండే పరిస్థితినే "ఆటిజం" అంటారు. ఈ సమస్యను పిల్లల్లో బాల్యంలోనే ప్రారంభమయ్యే నాడి సంబంధిత రుగ్మతగా చెప్పవచ్చును. "ఆటిజం" ఉండే పిల్లలు ఈ విధమైన లక్షణాలు కలిగి ఉంటారు. ఒకటే పనిని తరచూ చేయటం, ఆకస్మాత్తుగా కోపం రావటం, ఇతరులతో కలవకపోవడం, వింత శబ్దాలు చేయటం, ఎక్కువగా భయాందోళనకు గురి కావడం, స్టిమ్యులేటింగ్ బిహేవియర్ కలిగి ఉండడం, పిలిచిన పలకకపోవటం, విపరీతమైన మానసిక చలణం వంటి లక్షణాలు కలిగి ఉంటారు. ఈ లక్షణం గల పిల్లలుకు భవిత సెంటర్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని సందర్భంగా ఎంఈఓ ధర్మ శ్రీను తెలిపారు. భవిత సెంటర్ ఉపాధ్యాయులను ఎంఈఓ ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.సత్యనారాయణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐఈడి మేడం పి. జ్యోతి, భవిత విద్య ఉపాధ్యాయులు ఎం. సత్యనారాయణ పి. రవికుమార్ తో పాటు దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ నిధులతో
# జలవనరుల పనులు
### జిల్లా కలెక్టర్ అంబేద్కర్



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఉపాధి హామీ పనులలో జలవనరుల అభివృద్ధికి తొలి ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి త్రై మాసిక పనులలో చెరువులు, కాలువలు మరమ్మతులు, పూడిక తీతలు తదితర పనులకు ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎం.పి.డి.ఓలు, జలవనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి వ్యవసాయమే ప్రధాన వనరు అయినందున వచ్చే ఖరీఫ్ కు 1 లక్ష 25 వేల హెక్టార్లకు సాగు నీరందించడానికి ప్రణాళిక వేయాలని తెలిపారు. ప్రతి మండల అభివృద్ధి అధికారి, మండల ఇరిగేషన్ ఇంజినీరు కలిసి మండలం లో ఉన్న చెరువులను, కాలవలను, ఇతర జలవనరులను గుర్తించి ఉపాధి హామీ పనులలో వాటి అభివృద్ధికి గురువారం లోగా ప్రతిపాదనలు పంపాలన్నారు. ఖరీఫ్ కు చివ్వరి ఎకరం వరకు నీరందేలా ప్రణాళిక ఉండాలన్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ఉపాధి పనుల్లో కేవలం నీటి వనరులకు సంబంధించిన పనులు మాత్రమె జరగాలని స్పష్టం తెలిపారు. జూలై, ఆగష్టు, సెప్టెంబర్ నెలల్లో ఉద్యాన పంటలు, పశు గ్రాసం, అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని, ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు పనస కర్రను వీణల తయారీ లో వినియోగించడానికి పనస చెట్ల పెంపకానికి కూడా ప్రాధాన్యత నివ్వాలని తెలిపారు. అక్టోబర్ నుండి మార్చి వరకు సిసి రోడ్లు, బిటి రోడ్లు, ఇతర పనులకు ప్రాధాన్యత నివ్వాలని తెలిపారు. జూన్ నెల తర్వాత సాగునీటి సమస్య ఉండకూడదని, ఎలాంటి ఫిర్యాదులు అందకూడదని తెలిపారు. ఇరిగేషన్ శాఖ వారు ఉపాధి హామీ పథకం క్రింద సాధ్యమయ్యే పనులను మాత్రమే, ఉపాధి హామీ పథకం నిబంధనల మేరకు మాత్రమే ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. ఈ సమావేశం లో డ్వామా పి.డి. శారదా దేవి, ఇరిగేషన్ ఎస్.ఈ. అప్ప రావు, ఎం.పి.డి.ఓ లు, ఏ.పి.ఓ లు, ఇరిగేషన్ డి.ఈ లు ఏ.ఈ లు పాల్గొన్నారు.

# పశువులకు ,పక్షులకు సమస్త జీవకోటి జీవనాధారం నీరు

**– శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి**



పోలాకి, ఏప్రిల్ 02, మేజర్ న్యూస్: పశువులు పక్షులు సమస్త జీవకోటి జీవనాధారం నీరు అని నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు.పోలాకి మండలం, మబగాం గ్రామంలో వేసవికాలం నీటి ఎద్దడి నుండి కాపాడేందుకు నీటి తొట్టెలు ఏర్పాటు చేసేందుకు నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే మూడు నెలలు నీటి ఎద్దడి ఎండలు తీవ్రంగా ఉంటాయి కాబట్టి వాటిని ఎదుర్కొనేందుకు పశువులు పక్షులు సమస్త జీవకోటి జీవనాధారమైన నీటిని ఏర్పాటు చేసేందుకు గుంతలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో కూడా నీటి సమస్యలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, స్థానిక నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు

# డిజిటల్ అసిస్టెంట్ ల ఏ ఎస్ ఓ ప్రమోషన్ ఉత్తర్వులు పునరాలోచించాలి.

**సీఎం గారి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తాం . ఎమ్మెల్యే శంకర్**



శ్రీకాకుళం, ఏప్రిల్ 02, మేజర్ న్యూస్:

రాష్ట్రంలోని గ్రామ వార్డు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్నటువంటి డిజిటల్ అసిస్టెంట్లకు ఈ మధ్యకాలంలో ఎ ఎస్ ఓ గా ప్రమోషన్ కొరకు ఏర్పాటు చేసిన కమిటీ జి ఓ ను వెనుకకు తీసుకొన్న సందర్భముగా జి ఓ ను పునరాలోచించి మరల కమిటీ ఏర్పాటుచేసి న్యాయం చెయ్యాలి అని జిల్లాకు చెందిన డిజిటల్ అసిస్టెంట్లు ఎమ్మెల్యే గొండు శంకర్ వినతి పత్రం అందించారు .వీరిలో దాదాపు 80% బిటెక్ , ఎంటెక్, పిహెచ్ డి, పట్టాలు పొంది , టెక్నికల్ గా మేధస్సు ఉన్నవారే కనుక వారిని టెక్నికల్ వైపు పదోన్నతి కల్పించాలని కోరారు. సీఎం విజన్ స్వర్ణాంధ్ర 2047 కళల సహకారానికి అన్ని విధాలుగా వారికి అర్హత ఉందని అన్నారు, సిఎం పై , డిప్యూటీ సీఎం పై వారికి నమ్మకం ఉందని, వారికి న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే కి విన్నవించారు .విరి సమస్యలపై ఎమ్మెల్యే గొండు శంకర్ స్పందిస్తూ సిఎం గారు దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేటట్లు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో గార మండలం మరియు శ్రీకాకుళం రూరల్ మండల డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

# గురువుల బోధనలు, తల్లిదండ్రుల దీవెనలే మన అభివృద్ధి.

**- ప్రముఖ న్యూరాలజిస్ట్ నరేష్ తండ్యాల.**



నరసన్నపేట ఏప్రిల్ 2 మేజర్ న్యూస్ : నరసన్నపేట పట్టణంలోని విజ్ఞాన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు, వార్షికోత్సవము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజ్ఞాన్ విద్యానికేతన్ పూర్వ విద్యార్థి ప్రముఖ న్యూరాలజిస్ట్ నరేష్ తండ్యాల ముఖ్యఅతిథిగా, హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ గురువుల బోధనలు తల్లిదండ్రుల దీవెనలు వ్యక్తి ఎదుగుదలలో ప్రముఖ పాత్ర పోషిస్తాయని, విజ్ఞానాన్ని అందించే గురువుల మార్గదర్శకత్వాన్ని అనుసరించి ఉన్నత చదువులకు కృషి చేయాలని, కాలాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఏకాగ్రతతో చదువు ముందుకు సాగాలని, భావిభారత పౌరులైన మీరందరూ ఉన్నత ఆశయాలతో, కృషి పట్టుదలతో ముందుకు సాగాలని, తల్లిదండ్రుల శ్రమను గుర్తించి వారు ఆశలను నెరవేర్చాలని అన్నారు. తాను చిన్నప్పటి నుండి చదువుకున్న పాఠశాలకు ముఖ్యఅతిథిగా హాజరవడం గర్వకారణంగా ఉందని, తన ఉన్నతిలో విజ్ఞాన్ విద్యానికేతన్ గురువుల ప్రోత్సాహం ఎంతో ఉందని, వారిచ్చిన మనోధైర్యం తనను ప్రథమ స్థానంలో నిలిపిందని నరేష్ తండ్యాల అన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలతో పాటు, భవిష్యత్తు కళాశాలలో కూడా ఉత్తమ విద్యార్థులుగా రాణించాలని, తల్లిదండ్రుల శ్రమను గుర్తించి, చెడు వ్యసనాలకు దూరంగా చదువుపై శ్రద్ధ కొనసాగిస్తూ ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలని, విద్యార్థులందరూ గురువుల బోధనను చక్కగా వినడం ద్వారా విజ్ఞానాన్ని సంపాదిస్తారని, క్రమశిక్షణతో జీవితాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాల యాజమాన్య ఇప్పిలి జగన్నాథం, పంగ సత్యం, కలివరపు రామకృష్ణ, ఇప్పిలి రవికుమార్ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడాతూ విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యేందుకు ఎక్కువ మంది కృషి చేస్తున్నారని, సివిల్ సర్వీస్ రంగంలో ఉద్యోగ సాధన తో ఐపీఎస్, ఐఏఎస్ ఆఫీసర్లుగా చూడాలనే ఆశయం విజ్ఞాన్ విద్యానికేతన సంస్థకు ఉందని, మా విద్యార్థులైన మీరంతా ఆ దశలో ముందడుగు వేయాలని, విజ్ఞాన విద్యాసంస్థ యాజమాన్య కోర్కెను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. విజ్ఞాన విద్యానికేతన్ విద్యార్థులకు ఉత్తమమైన విలువలను అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, మూడున్నర దశాబ్దాలుగా విద్యా బోధన చేస్తూ ఎంతోమంది విద్యార్థుల అభివృద్ధిలో భాగస్వామ్యం కలిగిన విజ్ఞాన్ విద్యార్థుల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, విలువలతో కూడిన విద్యను అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరము విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరైన తల్లిదండ్రులు విద్యార్థుల ప్రదర్శనను తిలకించారు.






# రాష్ట్ర స్థాయి ఈఎండిపి పోటీలకు బ్రాహ్మణతర్లా ప్రాజెక్ట్.



పలాస,ఏప్రిల్ 02,మేజర్ న్యూస్.

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమం (ఈఎండిపి) ఎక్సిబిషన్ లో పలాస మండలం, బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పి.ప్రణీత్,ఎస్.కార్తీక్, కే.మోక్షజ్ఞ, ఏ.పూర్ణచందు,పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు కొయ్యల శ్రీనివాసరావు మార్గదర్శకత్వంలో రూపొందించిన అన్వేషి అనే ప్రాజెక్ట్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి,రాష్ట్రస్థాయి ప్రదర్శనకు అర్హత సాధించాయి. శ్రీకాకుళం ఉప విద్యాధికారి ఆర్. విజయకుమారి,జిల్లా సైన్స్ అధికారి ఎన్.కుమారస్వామి, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు సెక్రటరీ జి.రాజేంద్ర ప్రసాద్,ఉద్యం స్టేట్ లీడ్ సుశాంత్,జిల్లా మేనేజర్ అనూష నుంచి బహుమతిని అందుకున్నారు.ఈ విద్యార్థులకు,మార్గదర్శి ఉపాధ్యాయులు శ్రీనివాసరావును పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వి రమణా రావు,ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

# వ్యాసరచన పోటీలో ఐతమ్ విద్యార్థుల ప్రతిభ



టెక్కలి మేజర్ న్యూస్:02

విజిలెన్స్ అవేర్నెస్ వీక్ సందర్భంగా పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ ' కల్చర్ ఆఫ్ ఇంటిగ్రిటీ ఫర్ నేషన్స్ ప్రోస్పెరిటీ' అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల బిటెక్ ఈఈఈ కోర్సులో రెండో ఏడాది చదువుతున్న కె.వినోదిని, పి.పవిత్ర, జె.ప్రకాష్, జె. తరుణ్ న్ అత్యంత ప్రతిభ కనపరచి నగదు బహుమతిని సాధించారని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు విద్యార్థులను ఆయన అభినందించారు. మరిన్ని పోటీల్లో పాల్గొని ప్రతిభ కనపరచాలని డైరెక్టర్ ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు, హెచ్ఓడి డాక్టర్ డి. విజయ్కుమార్, ఎపిఎస్ఎస్ఎడిసి స్పోక్ డాక్టర్ బి.రామారావు, ప్రొగ్రామ్ కో–ఆర్డినేటర్లుగా వ్యవహరించిన అసిస్టెంట్ ప్రొఫెసరర్లు అశోక్ గంగలు , కె.కనకరాజులు డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వి. నాగేశ్వరరావుతో పాటు అభినందించిన వారిలో ఉన్నారు.

# నేడు బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు



ఆమదాలవలస, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్

ఆమదాలవలస మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం ఉదయం 10.30 గంటలకు బీసీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు నేరుగాదరఖాస్తు చేసుకున్న, ఆన్లైన్లో ద్వారా దరఖాస్తు చేసుకున్న 396 మంది తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఆన్లైన్లో అప్లై చేసిన ధ్రువపత్రాలను ఇంటర్వ్యూకు తమ వెంట తీసుకురావాలని సూచించారు. వివిధ కేటగిరీలకు 64 యూనిట్లకు సుమారు 144 లక్షల రూపాయల నిధులతో రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్ ను అందజేసిన శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి



పోలాకి, ఏప్రిల్ 02, మేజర్ న్యూస్: అధైర్య పడవద్దు అన్ని విధాలుగా అండగా ఉంటామని శాసనస భ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతున్న వనితమండలం పంచాయతీ , గజపతినగరం గ్రామానికి చెందిన దుంగ రాములమ్మకు వైద్య ఖర్చు నిమిత్తం రూ.60,600/– ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేసిన చెక్కును శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అందజేశారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు గొప్ప మానవత్వం కలిగిన వ్యక్తి అన్ని విధాలుగా సహకరిస్తుండడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎందరో పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుతున్నాయని శాసనసభ్యులు అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన మరియు మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, మెండ రాము, మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొండ మోసురు - కోదు వలస బీటీ రోడ్డు ప్రారంభోత్సవం



**పాచిపెంట, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ :** ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. పాచిపెంట మండలం కేరంగి పంచాయతీ కొండ మోసురు – కోదు వలస బీ.టీ రోడ్డును గిరిజన మంత్రి బుధవారం ప్రారంభించారు. రూ. 1.25 కోట్ల అంచనా వ్యయంతో రహదారి నిర్మాణం పూర్తి చేశారు. రహదారి నిర్మాణం వలన స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించడంతోపాటు, గిరిజన ప్రాంతాలలో డోలి మోతలు కనిపించకుండా ఉండేందుకు, ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహదం చేయనుందని మంత్రి తెలిపారు. గిరిశిఖర పంచాయతీగా ఉన్న కేరంగి పంచాయతీ గత ఐదు సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైందని, అక్కడి ప్రజలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామ సర్పంచ్ మరియు స్థానిక నాయకులు గతంలో అందించిన వినతులను పరిగణనలోకి తీసుకుని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ రహదారి నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ రహదారి వలన ప్రజల జీవన నాణ్యత మెరుగుపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గిరిజన గ్రామాల అభివృద్ధి తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన విషయం అని మంత్రి స్పష్టం చేశారు. మారుమూల గ్రామాల్లో మెరుగైన రవాణా, విద్య, వైద్యసేవలను అందించేందుకు ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని తెలిపారు. త్వరలోనే మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి, ప్రజలకు మరింత సౌకర్యాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేస్తుందని, ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. రహదారి నిర్మాణంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ, పాంచాలి సర్పంచ్ గూడెపు యుగంధర్, పాచిపెంట ఎంపీటీసీ పల్లేడ ఉమామహేశ్వరరావు, పాంచాలి ఎంపీటీసీ పి ఉమామహేశ్వరరావు, చల్ల కనక బాబు, కోరిపల్లి సురేష్, పూసర్ల నర్సింగరావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, ట్రైబల్ వెల్ఫేర్ ఇరిగేషన్ ఈ ఈ ఏ మణి రాజు, డి ఈ సంతోష్ కుమార్, ఏ ఈ బివి సత్యనారాయణ, ఎంపీడీవో బివిజె పాత్రో, ఎమ్మార్వో డి రవి, ఐసిడిఎస్ సిడిపిఓ బొత్స అనంతలక్ష్మి, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగ పిల్లలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి



**పూసపాటిరేగ, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ :** దివ్యాంగ్ పిల్లలను సాధారణ పిల్లలతో సమానంగా అభివృద్ధి చెందేందుకు తల్లిదండ్రులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల విద్యాధికారి బీ పాపి నాయుడు అన్నారు. ప్రపంచ ఆటిజం దినోత్సవం సందర్భంగా పూసపాటిరేగలో మండల విద్యాధికారి పాపినాయుడు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ప్రత్యేక ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల విద్యాధికారి పాపి నాయుడు మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలను తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా. ఇంద్రియాలను స్పందింప చేసే విధంగా దివ్యాంగుల పిల్లల పట్ల దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తల్లిదండ్రుల ఒత్తిడి ఇతరత్రా కారణాల వలన మానసిక ఇబ్బందులతో బాధపడుతున్న దివ్యాంగు పిల్లలను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో మరిన్ని సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, అటువంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా ఉండాలంటే తల్లిదండ్రులు దివ్యాంగ పిల్లలు పట్ల ప్రత్యేక చొరవ తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. అంతకుముందు పూసపాటి రాగులో ఆటిజం వ్యాధిపై ప్రత్యేక ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం సూర్యనారాయణ, బంగారు నాయుడు, వెంకటేశ్వరరావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాలకొండలో ఉచిత గుండె వైద్య శిబిరం

**పాలకొండ, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:** నగర పంచాయతీ పరిధిలో శ్రీ రామా కళామందిర్ వీధిలోగల శ్రీ కోట దుర్గా ఫిజియోథెరపీ క్లినిక్ ఆవరణంలో నేడు బుధవారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు డాక్టర్ అప్పికొండ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో కిమ్స్ ఐకాన్ విశాఖపట్నం జనరల్ ఫిజీషియన్ మరియు గుండె వైద్య నిపుణులు డాక్టర్ దావాల వాసు బాబు చే చాతి నొప్పి, చాతిలో అసౌకర్యం శ్వాస ఆడక పోవడం, తల తిర గడం, కళ్ళు తిరగడం, ఆయాసం, గుండె వేగంగా కొట్టుకోవడం వంటి ఇబ్బందులను తనిఖీ చేశారు ఉచితంగా బీపీ షుగర్ ఈసీజీ టు డి ఎకో న్యూరాలజీ మరియు నరాలు కండరాలు క్యాంపు నిర్వహించి పరీక్షలు చేసి ప్రతి ఒక్కరికి క్షుణ్ణంగా పరిశీలించి తగిన సూచనలు సలహాలు తెలియపరిచారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారుగా 200 పైగా ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు ఈ సదా అవకాశాన్ని నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రజలు సద్వినియోగం చేసుకోవడాన్ని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ దావాలా వాసు బాబు మరియు డాక్టర్ నవీన్ కుమార్ డా,సూర్యనారాయణ కిమ్స్ ఐకాన్ హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**గరుగుబిల్లి, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఈమేరకు ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రజా దర్బారు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగు తుందని కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి వెల్లడించా రు. మండల కేంద్రంలో బుధవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయా గ్రామా ల నుంచి సమస్యలపై ప్రజా ప్రతి నిధులు,ప్రజలు అందజేసిన వినతు లను ప్రభుత్వ విప్ తోయక జగదీ శ్వరి స్వీకరించారు. అనంతరం జరి గిన సమావేశంలో ప్రభుత్వ విప్ జగదీశ్వరి మాట్లాడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయా గ్రామాల నుంచి పలు సమస్యలు పరిష్కారం నిమిత్తం ప్రజా ప్రతి నిధులు ప్రజలు అందజేసిన వినతులు పరిష్కారం నిమిత్తం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. వీలున్నంత త్వరలో సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఈసందర్భంగా ప్రభుత్వ విప్ జగదీశ్వరి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ అక్కేన మధుసూధనరావు, కురుపాం మార్కెట్ కమిటీ చైర్మన్ కద్రక కళావతి, టిడిపి నాయకులు ఎం పురు షోత్తంనాయుడు, ఎం తవిటినాయుడు,అంబటి రాంబాబు, ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తి బాబు), ఎంబి విజయవాంకుసం, కోట భరత్ కుమార్ (సుమన్), మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి ధనుంజయ రావు, ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలం నాయుడు,సర్పంచ్ రౌతు గోవిందనాయుడు, ఎడ్ల శ్రీనువాస రావు,నల్ల తిరుపతినాయుడు,పల్ల పాపినాయుడు,బొత్స జగదీష్, మరడాన నారాయణస్వామి, గొట్టాపు లక్షునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యానసాగు పెంచేందుకు కార్యాచరణ: కలెక్టర్ అంబేద్కర్



**విజయనగరం బ్యూరో , ఏప్రెల్ 02 , మేజర్ న్యూస్ :** జిల్లాలో ఉద్యాన పంటల సాగును పెంచేందుకు 15 రోజుల్లోగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత జిల్లా పరిస్థితులను బట్టి వ్యవసాయ, అనుబంధ శాఖల ద్వారా జిడిపి పెంచేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఉద్యానసాగు, సూక్ష్మ సేద్యంపై కలెక్టర్ తమ క్యాంపు కార్యాలయంలో బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ఉద్యాన పంటల సాగు స్థితిగతులు, సూక్ష్మ సేద్యం అమలుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆహార పంటలకే కాకుండా, ఉద్యాన పంటల సాగుకు కూడా అత్యధిక ప్రాధాన్యత నివ్వాలని చెప్పారు. ఉద్యాన పంటల సాగును విస్తరించేందుకు ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలని ఆదేశించారు. ముందుగా అనుగుణమైన నేలను గుర్తించి, ఆయా రైతులను అవగాహన కల్పించి, చైతన్య పరచాలని చెప్పారు. ఈ కొత్త ఆర్థిక సంవత్సరంలో అన్ని పంటల సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచేందుకు తగిన ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. టిష్యూ కల్చర్ అరటి పంటకు ఎంతో డిమాండ్ ఉందని, ఈ ఏడాది కనీసం 500 హెక్టార్లలో అదనంగా వేయాలన్నారు. ముఖ్యంగా జాతీయ, రాష్ట్ర రహదారులకు ఆనుకొని ఉన్న మండలాల్లో దీనిని విస్తరించడం ద్వారా, మార్కెటింగ్, రవాణాకు అనుకూలంగా ఉంటుందని సూచించారు. హాస్టల్ విద్యార్థులకు అరటిపళ్లను పంపిణీ చేసే అవకాశాన్ని కూడా పరిశీలిస్తామని చెప్పారు. దీనికోసం మండలాల వారీగా అదనపు సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. జిల్లాలో మామిడి పంట విస్తారంగానే ఉందని, దీనిని మరింత పెంచే అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. ముఖ్యంగా సాగు విస్తీర్ణం కంటే, పంట దిగుబడి పెంచడంపై ఎక్కువ దృష్టి పెట్టాలని కోరారు. మామిడి అంటు కట్టడం, పునరుజ్జీవనం తదితర ప్రక్రియలను నిర్వహించేందుకు మండలానికి పదిమంది చొప్పున ఎంపిక చేసి శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ విధంగా ఈ ఏడాది అదనంగా కనీసం 1000 హెక్టార్లలో మామిడి పునరుత్పత్తి జరగాలని ఆదేశించారు.

జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును పెంచేందుకు విస్తారంగా అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ ఏడాది అదనంగా 1000 హెక్టార్లలో ఆయిల్‌పామ్ తోటలను వేయించాలన్నారు. కొబ్బరి సాగుకు కూడా మంచి అవకాశాలు ఉన్నాయని, ఈ ఏడాది నిర్ణయించుకున్న 400 హెక్టర్ల అదనపు సాగు లక్ష్యాన్ని చేరుకోవాలని చెప్పారు. జీడి పంట సాగును అదనంగా మరో 230 హెక్టార్లకు పెంచాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో చిన్నరైతుల సంఖ్య ఎక్కువగా ఉందని, ఉద్యాన పంటల సాగు ద్వారా వీరి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలని సూచించారు. చిన్న రైతులకు కూరగాయల సాగు, పూల సాగుపై అవగాహన కల్పించి, వాటిని విస్తరించేందుకు ప్రణాళికను రూపొందించాలని చెప్పారు. ఉద్యానసాగును పెంచేందుకు అదనంగా మరో 9 ఎఫ్‌పిఓలను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ఈ ఏడాది అదనంగా 2,500 హెక్టార్ల మేరకు సూక్ష్మ సేద్యాన్ని విస్తరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సిపిఓ పి.బాలాజీ, ఉద్యానశాఖ డిడి జమదగ్ని, ఏపిఎంఐపి పిడి పిఎన్‌వి లక్ష్మీనారాయణ, ఉద్యాన శాఖాధికారులు, సూక్ష్మ సేద్య ఏఓలు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలను సాధించేంతవరకు పోరాడతా: జీవన్న




**గుమ్మలక్ష్మీపురం, రెండు ఏప్రిల్ 2 (మేజర్ న్యూస్):** 1 ఇళ్ల స్థలాలను సాధించేంతవరకు పోరాడుతామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న అన్నారు. గుమ్మలక్ష్మీపురంలో గతంలో నిర్వహించిన ఇళ్ల స్థలాలు ఎల్విన్ పేట రెసిడెన్షియల్ స్కూలు ప్రక్కన ఉన్న స్థలము )పోరాట స్థలమును సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగు బిల్లి సూరయ్య, కుండంగి లింగరాజు ఇతర సీపీఐ నాయకులు ఇళ్ల స్థలాలు లబ్ధిదారులతో కలిసి ఇళ్ల స్థలాల పోరాట కేంద్రంను పరిశీలించారు. ఈ సందర్భంగా తోట జీవన్న మాట్లాడుతూ, గత సంవత్సరం గుమ్మలక్ష్మీపురం రెసిడెన్సియల్ స్కూల్ ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో సుమారు 350 మంది ఇల్లు లేని పేద గిరిజనులందరూ తుప్పలు, డొంకలు నరికి చదును చేశారన్నారు. ఈ సందర్భంగా పోరాటానికి నాయకత్వం వహించిన సిపిఐ నాయకత్వంపై ఫారెస్ట్ అధికారులు, పోలీసులు, స్థానిక వీఆర్వోలు మరి కొంతమంది నకిలీ గిరిజనులతో కేసు పెట్టడం జరిగిందన్నారు.సిపిఐ నాయకులు కురుపాం కోర్టుకు వాయిదాల నిమిత్తము వెళ్ళడం జరిగిందన్నారు. ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన సందర్భంగా కురుపాము గౌరవ శాసనసభ్యులు జగదీశ్వరిని సిపిఐ నాయకత్వంలో కలిసి ఇళ్ల స్థలాలు పంచాలని పొగడిగా అడగామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి పది మాసాలవుతున్న సందర్భంగా మరల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరికి విన్నవించామని అన్నారు. సిపిఐ నాయకత్వం పైన ఇళ్లస్థలాల పోరాటంలో పాల్గొన్న గిరిజనుల పైన కేసులు పెడుతూ, బెదిరింపులు చేస్తూ కేసులు పెట్టినా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇళ్లస్థలాలు సాధించేంతవరకు పోరాడుతామని ఆయన తెలిపారు. ఇళ్లస్థల పోరాటంలో లబ్ధిదారులు అందరు కూడా మరల పోరాటానికి సమాయత్తం అవ్వాలని పిలుపునిచ్చారు. 9న తేదీన ఎమ్మార్వో కి వినతిపత్రాలు: గతంలో గుమ్మలక్ష్మీపురం ఎమ్మార్వో ఆఫీస్ కి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇళ్ల స్థలాలు పోరాటంలో పాల్గొన్న లబ్ధిదారులందరూ కూడా వ్యక్తిగత దరఖాస్తులు ఇవ్వడమైనదనీ, మరలా కూడా తొమ్మిదవ తేదీన ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని వ్యక్తిగత అర్జీలు సమర్పించడం జరుగుతుందన్నారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని 9వ తేదీన పోరాటంలో పాల్గొన్న లబ్ధిదారులందరూ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన వార్డు ప్రజలు



**బొబ్బిలి, ఏప్రిల్ 02: మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణం 8వ వార్డు శివాలయం వీధి జయప్రకాష్ మున్సిపల్ స్కూల్ రోడ్డు లో 2024 ఆగస్టు 1,వ తారీకున కూడా ప్రమాదవశాత్తు రోడ్డు యాక్సిడెంట్లో బాలుడు మృతి చెందాడు. గుంతలు మయంగా ఉన్న రోడ్డులో ఇలా ప్రమాదంలో గురై ఇంకో కుటుంబం రోడ్డున పడకుండా ఉండాలని ఆగస్టు రెండవ తారీఖున గుంతల మయంగా ఉన్న రోడ్డును మాకు కొత్త రోడ్డు వేయాలని స్థానిక ప్రజలు రోడ్డుపై ధర్నా చేయడం జరిగింది.తక్షణమే స్పందించిన బొబ్బిలి శాసనసభ్యులు ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) ఘటన స్థలానికి వచ్చి ప్రజలతో మమేకమై త్వరలో కొత్త రోడ్డు వేపిస్తామని మాట ఇవ్వడం జరిగింది. ఇప్పుడు సిమెంట్ రోడ్డును వేయడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం గుంతల మయంగా ఉన్న రోడ్డును కొత్త రోడ్డు వేయడానికి సహాయ సహకారాలు అందించిన, పేదల సమస్యలను పరిష్కరించి పేదలకు సహాయ సహకారాలు అందించే మనసున్న మహారాజు బొబ్బిలి యువ రాజా బొబ్బిలి శాసనసభ్యులు బేబినాయన గారికి, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ గారికి,పట్టణ అధ్యక్షుడు 8,వ వార్డు కౌన్సిలర్ రాంబర్కి శరత్ బాబు గారికి,మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి గారికి,మున్సిపల్ అధికారులకు,కాంట్రాక్టర్ వారికి 8,వ వార్డు శివాలయం వీధి ప్రజలు పితాని శ్రీనివాసరావు,ఎస్.మురళిఎస్. నరసింహమూర్తి, ఆర్.ఎల్లేశ్వరావు,గౌరీ,రాణి,తదితరులు ధన్యవాదాలు తెలియజేశారు.

# సమన్వయంతో నవమి ఉత్సవాల నిర్వహణ



**నెల్లిమర్ల, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థంలో శ్రీరామనవమి ఉత్సవాలను అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో నిర్వహించాలని విజయనగరం ఆర్డీఓ దాట్ల కీర్తి సూచించారు. శ్రీరామనవమి ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై రామతీర్థంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ 6వ తేదీ వేకువ జామున 5 గంటల నుంచి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా దర్శనాలు కల్పించాలని ఆలయ ఈఓ శ్రీనివాసరావుకు సూచించారు. దాని కోసం పకడ్బందీగా క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. దర్శనాలకు విచ్చేసే భక్తులకు తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. స్వామి వారి కల్యాణంలో పాల్గొనే విఐపిలు, భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. మీడియా కవరేజ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. కల్యాణం అనంతరం తలంబ్రాల కోసం భక్తులు గందరగోళం సృష్టించకుండా తగినన్ని కౌంటర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆ రోజు వేకువ జాము నుంచి ఉత్సవాలు ముగిసే వరకూ వైద్యారోగ్య సిబ్బంది శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. సమన్వయంతో ఉత్సవాలలో పారిశుధ్య పనులు నిర్వహించాలని చెప్పారు. వివిధ ప్రాంతాల నుంచి ఉత్సవాలకు విచ్చేసే భక్తుల కోసం సరిపడే బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆర్డీవో సూచించారు. ట్రాఫిక్, పార్కింగ్ కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ఉత్సవాల్లో సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు. అనంతరం కల్యాణం నిర్వహించే మండపాన్ని, ప్రాంగణాన్ని అధికారులు పరిశీలించారు. ఆలయ ఈఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ డి సత్యనారాయణ, డీఎస్పీ ఎం శ్రీనివాసరావు, భోగాపురం రూరల్ సిఐ జి రామకృష్ణ, ఎక్సైజ్ సిఐ వెంకటరావు, తహశీల్దార్ సుదర్శనరావు, ఎంపీడీఓ రామకృష్ణ రాజు, నెల్లిమర్ల ఎస్సై బి గణేష్, ఆలయ అర్చకులు సాయిరామాచార్యులు, మల్లికార్జున శర్మ, కిరణ్ కుమార్, టీడీపీ జిల్లా కార్యదర్శి గేదెల రాజారావు, తంగుడుబిల్లి ఎంపీటీసీ సభ్యుడు చందక చిన్నం నాయుడు, గ్రామపెద్ద కంచరాపు రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ జిల్లాగా పార్వతీపురం: కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్



**పార్వతీపురం, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ :** జిల్లాలో సాధ్యమైనంత వరకు ఎరువుల వినియోగాన్ని తగ్గించి, ప్రకృతి వ్యవసాయ జిల్లా దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 4,800 ఎకరాల వరకు పైనాపిల్ సాగు చేసుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ, కేవలం 250 ఎకరాల విస్తీర్ణంలో సాగు జరగడం పట్ల కలెక్టర్ ఆరా తీశారు. ఈ ఏడాది కనీసం వేయి ఎకరాల్లో పైనాపిల్ సాగు జరగాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. ప్రాథమిక రంగాల వృద్ధిపై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రకృతి వ్యవసాయం ఎక్కువగా జరుగుతుందని, కావున సేంద్రియ పంటల రైతులను ప్రోత్సహించాలని అన్నారు. నిమ్మగడ్డికి మంచి గిరాకీ ఉందని, అందుకు తగిన ప్రణాళికలు రూపొందించి రైతులను ప్రోత్సహించాలన్నారు. రెండు వేల ఎకరాల్లో నిమ్మగడ్డిని సాగు చేసేందుకు అవకాశం ఉందని, ప్రస్తుతం 833 ఎకరాల్లో సాగు జరుగుతుందని, దాన్ని మరింత పెంపుదల చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 2 వేల హెక్టర్లలో ఆయిల్ పామ్ సాగు జరుగుతుందని, అది మరింత పెరగాలని, ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా జీడి, పసుపు, ఇతర అంతర్ పంటలపై వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రాథమిక రంగం ద్వారానే జిల్లాలో అధిక శాతం వృద్ధి సాధించేందుకు ఆస్కారం ఉందని, కావున సంబంధిత అధికారులందరూ ఆయా శాఖల ద్వారా సాధించగల వృద్ధిపై ప్రణాళికలు సిద్ధం చేసుకొని వచ్చే వారంలోగా నివేదికలను అందించాలన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా గొర్రెలు, పశువులు, కోళ్ల పెంపక యూనిట్లను ప్రోత్సహించి జీవనోపాధులు మరింత పెంచాలని అన్నారు. సెరికల్చర్ క్లస్టర్ లు ఏర్పాటుచేయాలని, దానికి మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. సెరికల్చర్ క్లస్టర్ లను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే అవకాశాలు పరిశీలించాలని, తద్వారా ప్రజల్లో ప్రాచుర్యం పొందగలరని చెప్పారు. ఫారం పాండ్స్ ఏర్పాటువలన వ్యవసాయ, మత్స్య సంపద సాగుకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, కావున రైతులు వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. ఇప్పటివరకు 9వేల ఫారం పాండ్స్ ప్రారంభించబడి కొన్ని పూర్తయ్యాయని, ఈ ఏడాది 50 వేల ఫారం పాండ్స్ లక్ష్యం కావాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. 90 గ్రామాల్లో 120 చెక్ డ్యాములు ప్రారంభించడం జరిగిందని, రానున్న రెండు మాసాల్లో అవి పూర్తికావాలని తెలిపారు. ఇకపై ప్రతి అధికారి ప్రతి మూడు మాసాలకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకొని, వాటిని పూర్తిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా వ్యవసాయ అనుబంధ శాఖలు ఎక్స్ పోజ్ ట వార్ లను నిర్వహించడం, రైతులకు తగిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందని, ఆ దిశగా ఆలోచనలు చేయాలని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య, పట్టు, పశు సంవర్ధక శాఖల అధికారులు కె.రాబర్ట్ పాల్, బి శ్యామల, టి. సంతోష్ కుమార్, ఎ.వి.సాల్మన్ రాజు, డా.ఎస్.మన్మధ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు సుధారాణి, జిల్లా ప్రణాళిక అధికారి పి.వీర్రాజు, ఎల్డిఎం ఎన్.విజయ్ స్వరూప్, కేవికె శాస్త్రవేత్త డా. శ్రీనివాసరాజు, జిల్లా అగ్రి ట్రేడ్, మార్కెటింగ్ అధికారి ఎల్.అశోక్ కుమార్, డీసీఓ పి.శ్రీరామ మూర్తి, ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**పార్వతీపురం, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలు పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, సమస్య విన్నవించిన వెంటనే పరిష్కరించడమే మా లక్ష్యం అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. బుధవారం వైకెఎంలోగల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజాదర్బార్ లో ఆయన ప్రజల సమస్యలను వినతుల రూపంలో స్వీకరించారు. వివిధ గ్రామం, పట్టణాల నుంచి వచ్చినవారు రోడ్లు, కాలువలు, పింఛన్లు, గృహాలు, భూ సమస్యలతోపాటు పలు రకాల వినతులను ప్రజల ద్వారా ఆయన స్వీకరించారు. వీటిపై ఆయన స్పందిస్తూ ఆయా సమస్యలకు సంబంధిత అధికారులతో తక్షణమే మాట్లాడుతూ కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే సూచించారు. ప్రజా సమస్యలను విన్న వెంటనే పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం ముందుంటుందని, ఎవరికి ఎటువంటి సమస్యలున్నా తెలియజేసిన వెంటనే పరిష్కరించడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆయన సూచించడం విశేషం.

# అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ సంసిద్ధత కార్యక్రమం



**గరుగుబిల్లి,ఏప్రిల్ 2 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెదగుడబ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి సూచనలు,సలహాలు మేరకు బుధవారం ప్రీ స్కూల్ సంసిద్ధత కార్యక్రమమును నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ సంసిద్ధత కార్యక్రమమును నిర్వహించడం జరిగిందని అంగన్వా డి వర్కర్ చింతాడ గౌరమ్మ తెలి పారు.ప్రీ స్కూల్ పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో ఆటపాటల ద్వారా విద్య ను నేర్పించడం జరుగుతుందని తెలిపారు.అంగన్వాడి కేంద్రాల్లో చదువుతున్న ప్రీస్కూల్ పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమం లో అంగన్వాడీ హెల్పర్ మంజుల, ఆశవర్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ రుణాల ఎంపికకు ఇంటర్వ్యూలు

**సీతానగరం ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్:** బి సి కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయనున్న సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు చేసు కున్న వారికి గురువారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి త్రివిక్రమారావు తెలిపారు ఈమేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ పరిధిలోని గ్రామాలకు సంబంధించి సబ్సిడీ రుణాలు మంజూరు నిమిత్తం దరఖాస్తులు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలను బ్యాంక్ అధి కారులు పాల్గొంటారని.మండలానికి సంబంధించి సుమారు 620 మంది సబ్సిడీ రుణాలు మంజూరు నిమిత్తం దర ఖాస్తులు చేసుకున్నారని .అయితే మండ లానికి ప్రభుత్వం 108 యూనిట్లను మంజూరు చేయడం జరిగిందని ఇంచార్జ్ ఈఓపిఆర్డి ఎం.ఎల్.ఎన్ ప్రసాద్ తెలిపారు.

# జిల్లా మత్స్య శాఖాధికారిగా సంతోష్‌కుమార్



**పార్వతీపురం, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ :** జిల్లా మత్స్య శాఖాధికారిగా టి.సంతోష్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ను ఆయన ఛాంబరులో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల కుండీని అందించారు. ఇప్పటివరకు జిల్లా మత్స్య శాఖాధికారిగా వి.తిరుపతయ్య కొనసాగిన సంగతి అందరికి విదితమే. జిల్లాలో మత్స్యకారులకు మేలు జరిగేలా చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా మత్స్య శాఖాధికారిని కలెక్టర్ కోరారు.

# వల్లరిగుడబ అంగన్వాడీ కేంద్రంలో హ్యాండ్ వాష్ కార్యక్రమం



**గరుగుబిల్లి, ఏప్రిల్ 2,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెదగుడబ ఐ సి డి ఎస్ సెక్టార్ పరిధిలోని వల్లరి గుడబ గ్రామం లోని అంగన్వాడి కేంద్రంలో బుధవారం ఐసిడి ఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మీ ఆధ్వర్యంలో హ్యాండ్ వాష్ కార్యక్రమమును నిర్వ హించారు. ఈమేరకు అంగన్వాడీ వర్కర్లు ఎస్ అరుణకుమారి, అధికారి సుజాతలు అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న పిల్లలచే హ్యాండ్ వాష్ చేయించారు. ఈసందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మీ మాట్లా డుతూ ఆరోగ్యంగా ఉండాలంటే ముందుగా మన చేతు లు పరిశు భ్రముగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని ఈమేరకు హ్యాం డ్ వాష్ ను ఒక అలవాటుగా మార్చు కోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వెలుగు వివో ఏ అల్లు ఉషారాణి తది తరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం



**గరుగుబిల్లి, ఏప్రిల్ 2,మేజర్ న్యూస్:** అభివృద్ధి,సంక్షేమానికి ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని కురుపాం నియోజకవర్గ శాసన సభ్యులు మరియు,ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మండల స్థాయి విస్తృతస్థాయి సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ జగదీశ్వరి మాట్లాడారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన అనంతరం ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఈసందర్భంగా ప్రభుత్వ విప్ జగదీశ్వరి పేర్కొన్నారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 3 వేల రూపాయల పింఛన్ ను నాలుగు వేల రూపాయలకు పెంచడం,అదేవిధంగా దివ్యాంగుల పింఛన్లు మూడు వేల రూపాయల నుంచి 6 వేల రూపాయలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వముకే దక్కుతుందని కొనియాడారు.గత ప్రభుత్వం ఐదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని అయితే తమ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగు తోందని చెప్పారు.మహిళలకు ఉచిత గ్యాస్ సబ్సిడీని అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర అభి వృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు అక్కేన మధుసూదనరావు, కురుపాం మార్కెట్ కమిటీ చైర్మన్ కడ్రక కళావతి, తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తము నాయుడు,అంబటి రాంబాబు, ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు), ముదిలిబాబు విజయవాంకుశం,కోట భరత్ కుమార్ (సుమన్), మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి ధనుంజయరావు,ఎడ్ల శ్రీనివాసరావు,నల్ల తిరుపతి నాయుడు, పల్ల పాపినాయుడు, బొత్స జగదీష్, గొట్టాపు లక్షుము నాయుడు,మరడాన నారాయణ స్వామి, బోను సత్యనారాయణ నాయుడు,జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివ, ఉపాధ్యక్షులు అక్కేన శంకర్రావు, మండల బిజెపి అధ్య క్షులు పెదిరెడ్డి అశోక్, తదితరులు పాల్గొన్నారు.


# ఉపాధి బిల్లులు వెంటనే చెల్లించాలి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 2, (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం మండలంలో నేటి వరకు పెండింగ్లో ఉన్న ఉపాధి బిల్లులు వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గరుగుబిల్లి సూరయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఉపాధి బిల్లులు చెల్లిం చాలని వ్యవసాయ కార్మిక సంఘం (బీ కె ఎమ్ యూ ) ఆధ్వర్యంలో గుమ్మలక్ష్మీపురం ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి బిల్లు చెల్లించాలని ఎంపీడీవో ఎస్. సాల్మన్ రాజు కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గరుగుబిల్లి సూరయ్య మాట్లాడుతూ, జిల్లాలో గత ఏడు వారాలుగా చేసిన ఉపాధి పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో ఉపాధి కూలీలందరూ ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఇటీవల కాలంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిపిన పాదయాత్ర సందర్భంగా అనేక మంది వ్యవసాయ కార్మికులు తన గోడును వెల్లబుచ్చుకున్నారని అన్నారు. ఇప్పటికే వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో పెండింగ్ ఉపాధి బిల్లు చెల్లించాలని అనేకమార్లు విన్నవిం చుకొన్నమని ప్రభుత్వము అధిక జిల్లా ఉన్నతాధికారులు ఉపాధి కూలీల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం గెలిచిన తర్వాత అనేక రకాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పి, కల్పించుతామని చెప్పి, పని దినాలు పెంచుతామని చెప్పి, నేటి వరకు వాటి అమలకు పూనుకోకపోగా చేసిన ఉపాధిపనులకు బిల్లులు చెల్లించకపోవడం చాలా అన్యాయ మని అన్నారు.ఇది ముమ్మాటికీ కూటమి ప్రభుత్వ వైఫల్యమైన అని అన్నారు. అంతేకాకుండా పని ప్రదేశాల్లో కనీస సదుపాయాలు లేవని చెరువుల్లో టెంట్లు,మెడికల్ కిట్లు,తాగునీరు వంటివి ఏమీ కనిపించడం లేదని అన్నారు.పార, గుణపాము వంటి పనిముట్లు ఇచ్చేవారే లేరని అన్నారు.

ఇప్పటికైనా పెండింగ్లో ఉన్న ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించాలని పని ప్రదేశంలో మౌలిక సదుపాయాలు మంచినీరు ప్రథమ చికిత్స పెట్టే గుణపాము పారలు తదితరు మౌలిక సదుపారని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయుకులు పూవల ప్రసాదు పత్తిక మోహన్, రమణ మూర్తి సింగన్న తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలో కార్యకర్తే రారాజు: మల్లిక్‌నాయుడు




**చీపురుపల్లి ఏప్రిల్ 2 మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీలో రా రాజు కార్యకర్తే నని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు స్పష్టం చేశారు. కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం స్థానిక పార్టీ కార్యాలయంలో "కార్యకర్తే అధినేత" అనే కార్యక్రమాన్ని నిర్వహించి కార్యకర్తలు, ప్రజల నుంచి వచ్చిన వినతలు రామ మల్లిక్ నాయుడు ఆధ్వర్యంలో బుధవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని, కార్యకర్తే అధినేత ఇదీ తెలుగుదేశం పార్టీ నినాదమని ఆ మాటను ఆచరణలో పెట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

శాసనసభ్యులు కిమిడి కళావెంకటరావు సూచనలతో తెలుగుదేశం పార్టీ విజయం కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని రామ్ మల్లిక్ నాయుడు పేర్కొన్నారు.

తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రతి బుధవారం చీపురుపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు.

పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలమని, దేశంలో ఏ పార్టీకి లేని సంస్థాగత నిర్మాణం తెలుగుదేశానికి ఉందని అన్నారు. ఇటీవల కోటి సభ్యత్వాలతో చరిత్ర సృష్టించిన పార్టీ తెలుగుదేశం పార్టీ, ఈ మేరకు అన్ని నియోజకవర్గాల్లో ప్రతి బుధవారం ఎమ్మెల్యేలు, ఇన్ ఛార్జ్ లు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారికి అండగా నిలవాలని వారి సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారని వివరించారు. పార్టీ నామినేటెడ్ పదవులు కేటాయింపులో కార్యకర్తలకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పార్టీని మరింత బలోపేతం చేయడానికి బూత్ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త సమర్థవంతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. చీపురుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి కొరకు సమగ్ర ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్లు రామ మల్లిక్ నాయుడు తెలియజేశారు. గ్రామాల్లో ఏవైనా అభివృద్ధి కొరకు సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే తక్షణం పరిష్కరించేందుకు కృషి చేస్తానని నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గవిడి నాగరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వర్షపు నీరు రహదారులపై రాకుండా కాలువల నిర్మాణాలు



**విజయనగరం కార్పోరేషన్, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:**వాడుక నీరు, వర్షపు నీరు రహదారులపై రాకుండా కట్టడి చేసేందుకు అవసరమైన అన్నిచోట్ల కాలువల నిర్మాణాలను చేపడతామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఈ మేరకు ఈరోజు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నగరంలో పలు ప్రాంతాలలో ఆయన సిబ్బందితో కలిసి పర్యటించారు. అల్లూరి సీతారామరాజు విగ్రహం నుండి ఫోర్ట్ సిటీ స్కూల్ వరకు ఉన్న ప్రాంతాన్ని గమనించారు.

రహదారికి ఇరువైపులా కాలువలు నిర్వహణ సరిగా లేనట్లు గమనించి తక్షణమే నూతనంగా కాలువ నిర్మాణ పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశించారు. అలాగే పలు ప్రాంతాలలో చెత్తాచెదారాలు నిల్వ ఉండడానికి గమనించి ప్రజారోగ్య సిబ్బందిని మందలించారు. నగర పరిశుభ్రతకు, క్రమబద్ధీకరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.

# పదవీ విరమణ వృత్తికే కాని సేవకు కాదు: ఐయుకేయఫ్ కన్వీనర్ మమ్ముల

**రామభద్రపురం, ఏప్రియల్ 2(మేజర్. న్యూస్** :ఉద్యోగంలో నిభందనలు మేరకు ప్రభుత్వం నిర్దేశించిన వయసు ప్రకారం పదవీ విరమణ తప్పదని,ప్రజా సేవకయితే విరమణ ఉండదని ఇంటర్నేషనల్ యునైటెడ్ కలాం ఫౌండేషన్ ఏపి అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు అన్నారు.బుధవారం ఉదయం స్థానిక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ మాష్టారు దర్రు రాజు పదవీ విరమణ సత్కార సభ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే.కామేశ్వరరావు అధ్యక్షతన ఉపాధ్యాయులు,కార్యాలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా రాజు మాష్టారు మిత్రులు,సన్నిహితులు, కుటుంబ సభ్యులు పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు.పాచిపెంట మండల విద్యాశాఖాధికారి జోగారావు, సామాజిక సేవకుడు క్రుష్ణాజీ,మరడాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి తిరుపతి రావు,ఆరికతోట,రొంపల్లి ప్రధానోపాధ్యాయులు,ఆయన కుమారుడు తదితరులు మాట్లాడారు.

# కోట్యాడ జడ్పీ హై స్కూల్ లో ఘనంగా ఫేర్వెల్ పార్టీ





**లక్కవరపుకోట, ఏప్రిల్ 2 మేజర్ న్యూస్:** మండలము లోని జడ్పీ ఉన్నత పాటశాలలో పదవతరగతి వీడ్కోలు కార్యక్రమం ఎచ్ ఎం పద్మావతి ఆధ్వర్యములో బుధవారం ఘనంగా నిర్వహించారు ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసా...ము , చదువులమ్మ చెట్టు నీడలో... వీడలేమంటూ . 66 మంది విద్యార్థులకు 3 నుండి 9 తరగతుల విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఈ విద్యాలయం మాకు దేవాలయం లాంటిది 6 నుండి 10 వ తరగతి వరకూ ఈ పూలవనం లాంటి పాఠశాలలో ఉపాధ్యాయులు తోటమాలి లా మమ్మలను అభివృద్ధి చేశారని విద్యార్థులు తమ అనుభవాలను భావాలను తెలిపారు. కొందరు విద్యార్థులు కన్నీరు పెట్టుకున్నారు. మా అభివృద్ధికి గురువులు పాఠశాలలో మాత్రమే కాకుండా పేరెంట్స్ తో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ రాత్రుళ్ళు కూడా మా ఇళ్లకు, ఊర్లుకు వచ్చి జాగ్రత్తలు చెప్పేవారు.అని ఇటువంటి ఉపాధ్యాయుల నీడలో చదువుకుని ఇప్పుడు పాఠశాలను విడిచి వెళ్లడం పై ఇటు విద్యార్థులు ఏంతో భాదను వ్యక్తం చేసారు అలాగే విద్యార్థులు వెళ్లిపోవడం పై తమకి భ్దాధగా ఉందని ఉపాధ్యాయులు తెలిపారు ఎచ్ ఎం పద్మావతి పదవ తరగతి అనంతరం ఫ్యూచర్ కోర్స్ లు అందుబాటులో వున్నాయి వాటి ఉపయోగాల పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# గడసాంలో పింఛన్లు పంపిణీ

**దత్తిరాజేరు, ఏప్రిల్ 2 మేజర్ న్యూస్:** మండలం గడసాం గ్రామంలో " మండల టిడిపి ఉపాధ్యక్షులు మజ్జి మహేష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లు" s ార్యక్రమంలో కొత్తగా మంజూరైన పెన్షన్లను బుదవారంపంపిణీ చేయడం జరిగింది.ఇటీవల మరణించిన పల్లికల అప్పన్న భార్య పల్లికల లక్ష్మికు ' స్పౌజ్ కేటగిరి' లో భాగంగా 3 నెలల పెన్షన్, నేతేటి పైడితల్లి భార్య నేతేటి అంకమ్మకు 1 నెల పెన్షన్ను ఇవ్వడం జరిగింది...... ఈ కార్యక్రమంలో గడసాం గ్రామానికి చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.......



# 30% ఐ ఆర్ తో పిఆర్సి నియమించాలి.

### మెమో 57 ని అమలు చేయాలి.
### ఆర్థిక బకాయిలు చెల్లించాలి . ఫ్యాప్టో డిమాండ్.




శ్రీకాకుళం, ఏప్రిల్ 02, మేజర్ 2: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా ఫ్యాప్టో చైర్మన్ బమ్మిడి శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల నిరసన కార్యక్రమం జరిగిందిలి. కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్ బమ్మిడి శ్రీరామ్మూర్తి, సెక్రటరీ జనరల్ పడాల ప్రతాప్ కుమార్ ఫ్యాప్టో సభ్య సంఘాల నాయకులు మాట్లాడుతూ వెంటనే 30 శాతం ఐ ఆర్ ప్రకటించాలని 12వ పిఆర్సి కమిషన్ నియమించాలని, 11వ పిఆర్సి బకాయిలు చెల్లించాలని పెండింగ్ మూడు డిఏ లు చెల్లించాలని, మెమో 57 అమలు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని, ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్య పరిష్కరించి ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో సభ్య సంఘాల నాయకులు మజ్జి మదన్మోహన్ ఏపీటీఎఫ్ 257, ఎస్ కిషోర్ కుమార్ చౌదరి రవీంద్ర లండ బాబురావు యుటిఎఫ్, టెంక చలపతిరావు బి రవి కుమార్, ఏపిటిఎఫ్ 1938, ఎస్వీ రమణమూర్తి ఎస్ టి యు, పూజారి హరి ప్రసన్న ,కొమ్ము అప్పలరాజు డిటిఎఫ్, వాల్తేటి సత్యనారాయణ హెడ్మాస్టర్ అసోసియేషన్ , జి రమణ ఎస్టియు ,సీర రమేష్ బాబు బి టి ఏ, జగన్మోహన్ ఆప్తా బలివాడ ధనుంజయ రావు పిఎస్ హెచ్ఎంఎ, కొత్తకోట శ్రీహరి సిపిఎస్ యుఎస్ , గొంటి గిరిధర్ జన విజ్ఞాన వేదిక తదితర సంఘాల నాయకులు మాట్లాడుతూ నూతన ప్రభుత్వానికి మొట్టమొదటిసారిగా ఆర్థిక సమస్యలు పరిష్కారం డిమాండ్ చేస్తూ చేస్తున్న పోరాటమని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమం లో వివిధ సంఘాల నాయకులు బి వెంకటేశ్వర్లు, ఎర్నాగల వాసుదేవరావు, చావలి శ్రీనివాస్, పొందూరు అప్పారావు , ఎండ ఉమాశంకర్, జి భాస్కరరావు, టివి టి భాస్కర్, పి సూర్య ప్రకాష్ తిరుమల రావు, జీ రమేష్ వివిధ సంఘాల జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు. సమస్యలను ప్రభుత్వానికి నివేదించవలసిందిగా కలెక్టర్ గారికి విజ్ఞాపనలతో చేయడం జరిగింది

# ప్రజా సమస్యలపై తక్షణమే పరిష్కారం.

### -ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం ఏప్రిల్ 2 మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో ప్రజలు వారి సమస్యలను నేరుగా తమ దృష్టికి తేవాలని సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. 02- 04- 2025,బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. శ్రీకాకుళం, గార శ్రీకాకుళ పట్టణంలోని ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులు సంప్రదించి సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తామని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వములో ప్రజా సమస్యలకే పెద్దపీట వేస్తున్నామని, ఎవరికి ఏ సమస్య వచ్చినా నిరభ్యంతరంగా వారి సమస్యలను తెలపవచ్చని తక్షణమే చర్యలకు ఆదేశాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని, సమస్యలు పరిష్కారం వెంటనే జరుగుతుందని తెలిపారు. సమస్యలు పరిష్కరించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఈ ప్రజా దర్బార్ కు అధిక సంఖ్యలో ప్రజల వచ్చి సమస్యలపై వినతలు అందజేశారు.

# రాజీవ్ గాంధి యునివర్సిటీ లో శక్తి అవేర్నెస్ ప్రోగ్రాం..

ఎచ్చెర్ల ఏప్రిల్ 2: మేజర్ న్యూస్ :రాజీవ్ గాంధి యునివర్సిటీ లో శక్తి అవేర్నెస్ ప్రోగ్రాం విద్యార్థులకు వివరిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ రవి విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి అని ఏదైనా అత్యావసరం అనుకుంటే శక్తి ఆప్ నీ ఉపయోగించాలని డైరక్టర్ బాలాజీ పరిపాలనా అధికారి ముని రామ కృష్ణ, విద్యార్థులకు చెప్పారు. ఈ కార్యక్రమం లో డీన్ శివ రామ కృష్ణ,డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ గేదెల రవి, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు,అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు




# టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్



ఆమదాలవలస, ఏప్రిల్ 2 మేజర్ న్యూస్

ఆమదాలవలస టిడిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశాలు మేరకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు బుధవారం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల నుంచి పలువురు ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. పింఛన్ల మంజూరు చేయాలని అధికంగా వినతలను అందజేశారు. వ్యక్తిగత, ప్రజా సమస్యల కోసం పలువురు దరఖాస్తులు చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని టిడిపి నాయకులు తెలిపారు. అనంతరం కొత్తగా మంజూరైన పింఛన్లను వివిధ గ్రామాల లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి మొదలవలస రమేష్, టీడీపీ మండల అధ్యక్షులు నూక రాజు, సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి, గుజ్జల లక్ష్మణరావు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 8 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్.

**కాశీబుగ్గ ఎస్.ఐ. నర్సింహమూర్తి.**

పలాస,ఏప్రిల్ 02,మేజర్ న్యూస్.

పేకాట ఆడుతున్న 8 మంది ముద్దాయిలు ను అరెస్టు చేశామని కాశీబుగ్గ ఎస్ ఐ నర్సింహమూర్తి తెలిపారు.పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని నర్సిపురం లేఅవుట్ ప్రాంతంలో బుధవారం పేకాట అడుతున్న 8 మంది జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 60,400 రూపాయలు నగదు,ఒక ఆటో,మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని, దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని ఎస్.ఐ ఆర్.నర్సింహమూర్తి తెలిపారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం.



**పలాస,ఏప్రిల్ 02,మేజర్ న్యూస్.**

విద్యార్థులకు క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డిక్టర్ జె.వెంకటలక్ష్మి అన్నారు.పలాస డిగ్రీ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు బుధవారం క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, శరీరదారుద్యం పెంపొందడంతో పాటు రోగాలు దరిచేరకుండా శక్తిని చేకూరుస్తుందని చెప్పారు.అంతేకాక స్నేహభావం, సుహృద్భావ వాతావరణం ఏర్పడుతుందన్నారు.అనంతరం 100,200 మీటర్ల పరుగు పందెం, షార్ట్ పుట్,వాలీబాల్, త్రోబాల్ వంటి వివిద క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో బాలుర విభాగంలో 100 మీటర్ల పరుగుపందెంలో మొదటి బికాం విద్యార్థి డి ప్రసాదరావు 200 మీటర్ల పరుగు పందెంలో రెండవ సంవత్సం బికాం విద్యర్థి ఎన్.కె.మగ్ బాల్ బంగారు పతకాలు సాధించారు.బాలికల విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో రెండవ ఏడాది బికాం విద్యార్థిని పి.లక్ష్మి, 200 మీటర్ల పరుగు పందెంలో జె.కుసుమ బంగారు పతకాలు సాదించారని పి.డి.డాక్టర్ పి.మధు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్.గణపతి,ఐక్యూఎసి కో ఆర్డినేటర్ పి.వి.రమణ,ఎన్ఎసి కో ఆర్డినేటర్ శ్రీనివాస పట్నాయక్,ఎం.ఎన్.హెచ్ ప్రసాద్, వై.రాజేష్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి ఆవిర్భావ దినోత్సవం

### వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రవికుమార్



ఆమదాలవలస, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్

ఆమదాలవలస ఎమ్మెల్యే,శాసనసభ పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అమెరికాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే . ఈ పర్యటనలో భాగంగా సెయింట్ లూయిస్ లో టిడిపి ఎన్నారై విభాగం నాయకులు ఏర్పాటు చేసిన టిడిపి ఆవిర్భావ దినోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 43 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ సాధిస్తున్న విజయాలని ప్రస్తావించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. అందరు మెచ్చే రాజధాని అమరావతి నిర్మాణానికి రూపు శిల్పి అయ్యారన్నారు. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని చెప్పారు. టిడిపికి నాటినుండి నేటి వరకు అమెరికాలో స్థిరపడిన తెలుగువారు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని కొనియాడారు. ఖండాంతరాల్లో కూడా తెలుగుదేశం జెండా రెపరెపలాడడం అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలుగువారికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్ని ఎమ్మెల్యే వివరించారు.



## 40 అడుగుల రహదారి విస్తీరణకు మార్కింగ్

టెక్కలి మేజర్ న్యూస్:02


ప్రతిరోజు ఉదయం నుండి రాత్రి వరకు ఆ రహదారిలో రద్దీతో నిరంతరం ట్రాఫిక్ సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి ఇబ్బందులు పడుతున్న రహదారికి ఇప్పుడు మోక్షం కలుగుతుంది. మండలంలోని స్థానిక టెక్కలి నుండి చింతలగార రహదారి విస్తీర్ణ కోసం అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు బుధవారం టెక్కలి మేజర్ పంచాయతీ అధికారుల పర్యవేక్షణలో స్థానిక అంబేద్కర్ కూడలి నుంచి తొలిసూరుపల్లి వరకు 40 అడుగుల రహదారి విస్తీర్ణకు గాను కొలతలు వేసి మార్కింగ్ చేశారు. రహదారి మార్గంలో ఉన్న ఇల్లు, షాపులకు మార్కింగ్ చేయడంతో యాజమాన్యం గుండెల్లో గుబెలు మొదలైంది. ఈ రహదారితో మార్గంలో ఉన్న ఇల్లులు,దుకాణాలు చాలావరకు పోతాయని, స్థానికులు రోడ్లో పడాల్సిన పరిస్థితి నెలకొంటుందని ఆందోళన చెందుతున్నారు. ఈ మార్కింగ్ ప్రక్రియను పంచాయతీ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు పరిశీలించారు.

## నౌపడలో భూలోకమ్మ తల్లి హుండీ డబ్బులు చోరీ



సంతబొమ్మాళి, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ : మండలంలో నౌపడ గ్రామంలోని ఇటీవల పునర్నిర్మానం చేసుకున్న భూలోకమ్మ తల్లి ఆలయానికి సంబంధించిన హుండీలోని డబ్బులు బుధవారం చోరీ కి గురయ్యాయి. చిన్న కర్ర పుల్లకి బబుల్ గమ్ అంటించి హుండీ రంధ్రం ద్వారాతో హుండీలో ఉన్న 500,200,100,50 నోట్లు తీసివేసి మిగిలిన చిల్లర 180 రూపాయలను అలాగే వదిలేశారు. సుమారుగా రూ. 20 వేలు వరకు చోరీకి గురైందని స్థానికులు అంటున్నారు. దీనిపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

## ఆటిజం పై అవగాహన ర్యాలీ




మెలియాపుట్టి. ఏప్రిల్ 2. మేజర్ న్యూస్...

మెళియాపుట్టి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 'ప్రపంచ ఆటిజం దినోత్సవం' ఘనముగా నిర్వహించారు. ఆటిజం అవగాహన ర్యాలీని విద్యార్థులు నిర్వ హించారు. ఈ సందర్భముగా ఎంఈఓ దేవేందర్ రావు మాటా డుతూ.... ఆటిజం అనేది వ్యాధి కాదని.. నివారించ దగ్గ సమస్య అని తెలిపారు. ఆటిజం లక్షణాలను, వైకల్యం తగ్గించుటకు పాటించవలసిన మెలకువలను తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ- పద్మనాభరావు,హెచ్ఎం గణపతి రావు, ఉపాధ్యాయులు ఝాన్సీరాణి, శివప్రసాద్, విద్యార్థులు తదితరులు. పాల్గొన్నారు.

## షిరిడి సాయి పాదాలు తాకిన సూర్య కిరణాలు.


సంతబొమ్మాళి, ఏప్రిల్ 2,మేజర్ న్యూస్ :

సంతబొమ్మాళి లో వెలసిన శ్రీ షిరిడి సాయి బాబా పాదాలను సూర్య కిరణాలు తాకిన అరుదైన సంఘటన బుధవారం జరిగింది.అప్పటికి ఆలయం లో ఉన్న సాయి భక్తులు ఆ దృశ్యాన్ని చూసి భక్తితో పరవశించి పోయారు. సంతబొమ్మాళి బీసీ కాలనీ చెరువు గట్టు పై ఇటీవల నూతనంగా నిర్మించిన సద్గురు శ్రీ షిరిడి సాయి ఆలయం గత నెలలో ప్రతిష్ట మహోత్సవం జరిగింది.

# హేతుబద్ధతలేని వర్గీకరణ ఆపాలి..

**- కులగనన చేసిన తర్వాతే వర్గీకరణములు చేయాలి.**

**- నరసన్నపేటలో రెల్లి సామాజిక వర్గం నిరసన.**



నరసన్నపేట ఏప్రిల్ 2 మేజర్ న్యూస్ : హేతుబద్ధతలేని వర్గీకరణ తక్షణమే నిలుపుదల చేయాలని, కుల గణన చేసి జిల్లా జోన్లు వారీగా వర్గీకరణ చేయాలని, వెనుకబాటుతనానికి ప్రాధాన్యత నివ్వాలని, 2004 సంవత్సరంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు అమలు చేయాలని, రెల్లి గ్రూపు కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, నరసన్నపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించే కార్యక్రమాన్ని, అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపే కార్యక్రమాన్ని, వర్గీకరణ అమలకు వ్యతిరేకంగా ర్యాలీని నిర్వహించారు. నరసన్నపేట పట్టణంలోని రెల్లి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణలో రెల్లి గ్రూప్ కులాలకు తీరని అన్యాయం జరుగుతుందని, విద్య ఉద్యోగ ఉపాధి తీవ్ర నష్టం కలుగుతుందని, అందువల్ల ఎస్సీల వర్గీకరణ జరిపితే ముందుగా కుల గణనను నిర్వహించాలని, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ వర్గీకరణ చేస్తే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్ అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు డేవిడ్, టిడిపి నాయకులు బెవర రాము, సామాజిక వర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

# చేతి పంపు మరమ్మత్తులు చేపట్టిన పంచాయితీ..



నరసన్నపేట ఏప్రిల్ 2 మేజర్ న్యూస్: నరసన్నపేట పట్టణంలోని శ్రీరాంనగర్ ప్రాంతంలో ఉన్న చేతి పంపు గత కొన్ని నెలలుగా పని చేయకపోయిన విషయాన్ని స్థానికుల విజ్ఞప్తి మేరకు సూర్య దినపత్రికలో బుధవారం ప్రచురించిన కథనానికి స్పందించిన నరసన్నపేట మేజర్ పంచాయతీ ఈవో పి ద్రాక్షాయిని, గ్రామపంచాయతీ సిబ్బందితో బుధవారం చేతి పంపు మరమ్మతులు నిర్వహింప చేశారు. చక్కగా మంచినీరు అందుబాటులోకి రావడంతో వీధివాసులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈవో తీసుకున్న చర్యల పట్ల శ్రీరామనగర్ ఒకటి, రెండు వీధివాసులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# బాధితులకు న్యాయం చేస్తాం

**-పాతపట్నం బీజేపీ సమన్వయకర్త సలాన శరత్.**



మెలియాపుట్టి. ఏప్రిల్ 2. మేజర్ న్యూస్....

మూగజీవాలను సజీవదహనం చేయడం అమానుషమని పాతపట్నం నియోజకవర్గ బీజేపీ సమన్వయకర్త సలాన శరత్ కుమార్ అన్నారు. మెలియాపుట్టి మండలంలోని గొకర్ణపురం పంచాయతీ పరిధిలో గల మజ్జోడపేట గ్రామానికి సమీపంలోని ఒడిశా సరిహద్దులో కరజాడ గ్రామానికి చెందిన సార రామయ్య,దాసరి శ్రీనివాసులు,దాసరి ఢిల్లేశ్వరరావు కు చెందిన సుమారు 16 గొర్రెలను గుర్తు తెలియని వ్యక్తులు సజీవ దహనం సుమారు లక్షన్నర రూపాయలు నష్టం జరిగిందన్నారు. ఈ విషయం తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గ బీజేపీ సమన్వయకర్త సలాన శరత్ కుమార్ బుధవారం సంఘటనా స్థలాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూగజీవాలను సజీవ దహనం చేయడమనేది అమానుషమని దీనిని బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందని, నిందితులకు పై కఠిన చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేసే వరకు అండగా ఉంటామని భరోసానిచ్చారు.దీనిని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి తీసుకువెళ్లి యాదవుల సమస్యను పరిష్కరించి న్యాయం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక గొకర్ణపురం పంచాయతీ సర్పంచ్ సేనాపతి రవికుమార్,మండల బీజేపీ అధ్యక్షుడు నెమలపురి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలపై అన్యమత ప్రచారం తగని చర్య..

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.**



జలుమూరు ఏప్రిల్ 2 మేజర్ న్యూస్ :

హిందూ దేవాలయాలపై అన్యమత ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని,మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ఇటువంటి చర్యలు చేపట్టడం సరైన విధానం కాదనీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. బుధవారం చల్లవానిపేటలో నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని కులాలు, మతాలు వారిని ప్రభుత్వం సమానంగా చూసుకుంటుందని ,ఇలాంటి రెచ్చగొట్టే విధానం సరికాదన్నారు.జిల్లా పోలీస్ యంత్రాన్ని దోషాలని పట్టుకుని కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్ర నాయుడు , సర్పంచులు దుంగ స్వామిబాబు ,పంచిరెడ్డి రామచంద్రరావు,గుండ రామకృష్ణ ,కూన వీరన్న రెడ్డి జయరాం తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ కట్టడాలు నిలుపుదల

డుంబ్రిగుడ, ఏప్రిల్ 2 మేజర్ న్యూస్:- పంచాయతీ కేంద్రం కించుమండలో అక్రమ కట్టడాలను రెవెన్యూ, పంచాయతీ అధికారులు నిలుపుదల చేశారు. ఆ గ్రామ గిరిజనులు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఆర్ ఐ రాజు, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ అక్రమ కట్టడాలను పరిశీలించారు. అనంతరం సంబంధిత నిర్మాణదారులకు నోటీసులు అందజేశారు. దీన్ని అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. విఆర్వోవో సింహాచలం, పంచాయతీ నాయకులు చిరంజీవి, రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముల దేముడు చారిటబుల్ ట్రస్ట్ సాయం

ఆరిలోవ, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్



ఈనెల తొమ్మిది నుంచి 13 వార్డులో పరిధిలో శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించే వారికి వి. జ్యూయలరీ మార్ట్ సహకారంతో శ్రీరాముల దేముడు చారిటబుల్ ట్రస్ట్ తరఫున నాలుగు రైస్ బ్యాగులు ఉచితంగా ఇస్తామని ట్రస్ట్ అధినేత కాకి గంగరాజు (క్యాటరింగ్ రాజు) ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించేవారు అన్నప్రసాద వితరణ కోసం తమను సంప్రదిస్తే ఉచితంగా నాలుగు రైస్ బ్యాగులు అందిస్తామని తెలిపారు. సీతారాముల కళ్యాణం నిర్వహించేవారు తమ ఉత్సవాలకు సంబంధించిన కరపత్రం లేదా ఆహ్వాన పత్రం చూపిస్తే చాలని, రైస్ బ్యాగ్లు అందిస్తామని చెప్పారు. తమ ట్రస్ట్ తరఫున అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఉంటుందని ఇటీవల రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు పండ్లు అందించామని కేటరింగ్ రాజు తెలిపారు. తొమ్మిది, పది, పదకొండు, పన్నెండు, పదమూడు వార్డుల పరిధిలో తామే రైస్ బ్యాగ్ లను రామాలయం లేదా సీతా రాముల కళ్యాణం నిర్వహించే వేదిక వద్దకు తీసుకువచ్చి అందిస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 95505 78107లో సంప్రదించాలని కోరారు.

## విశాఖ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జరిగిన నవ సమాజ నిర్మాణం



నరవ: స్థానిక విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ కళాశాలలో నవ సమాజ నిర్మాణం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ నగర పోలీస్ కమిషనర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ. విద్యార్థిని విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్లాలంటే క్రమశిక్షణ చాలా అవసరమని సూచించారు. అదేవిధంగా సోషల్ మీడియాలో జరిగే మోసాలను బెట్టింగ్ యాప్స్ గురించి, దుమపానం, మద్యపానం, ర్యాగింగ్ తదితర అంశాలపై క్లుప్తంగా వివరించి ప్రతి ఒక్కరు ఎలాంటి విషయాలకు దూరంగా ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. అదేవిధంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మత్తు పదార్థాలకు మాదకద్రవ్యాలకు ఆర్థిక నేరాలకు దూరంగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జూన్ 2 డిసిపి శ్రీమతి డి మేరీ ప్రశాంతి,పృధ్వితేజ, పెందుర్తి సతీష్ కుమార్, ఇతర పోలీస్ సిబ్బంది,ప్రిన్సిపాల్, కళాశాల చైర్మన్ జి.సత్యనారాయణ గారు, డా.జీ.వి ప్రదీప్ వర్మ వివిధ విభాగాల అధిపతులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆనందోత్సవాల నడుమ పూర్వ విద్యార్థుల కలయిక



గాజువాక, ఏప్రిల్ 2 ,మేజర్ న్యూస్

1975-76 సంవత్సరంలో గాజువాక జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల కలయిక జరిగినది. బుధవారం నాడు గాజువాక బీసీ రోడ్లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థులు ఆనందాల నడుమ అపూర్వంగా కలిశారు.బుధవారం నాటికి 50 సంవత్సరాలు (స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థుల కలయిక తొలిసారిగా 2019లో జరిగినది. అప్పుడు సుమారు 80 మంది పూర్వ విద్యార్థులు హాజరై గాజువాక జిల్లా పరిషత్ హై స్కూల్లో వేడుకలు నిర్వహించారు. పాఠశాలకు సంబంధించి కొన్ని కార్యక్రమాలు పూర్వ విద్యార్థులచే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థులు కలియక జరుగుతుందని నేటికీ 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఒకరికి ఒకరు కుశల క్షేమాలు తెలుసుకొని పలకరించుకుని ఉల్లాసంగా ఆనంద సంబరాలు మునిగితేలారు. వారి కష్ట సుఖాలను ఒకరికి ఒకరు పంచుకున్నారు. అప్పటి రోజుల్లో జరిగిన తీపి గుర్తులు నెమరు వేసుకొని ఆనందముతో రోజంతా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గానాల బ్రహ్మం, ఉడా వెంకట శ్రీనివాసరావు (కొండ బాబు) బోయి పెరిరెడ్డి,వై. ఈశ్వరరావు, జీలకర్ర రమణ, కుంచరావు%శీ%, వై. తాతారావు,దేవి తదితరులు పాల్గొన్నారు

# అత్యదికంగా రికార్డుస్థాయిలో 83.29 కోట్ల రూపాయలను వసూలు

గాజువాక, ఏప్రిల్ 2 ,మేజర్ న్యూస్

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ గాజువాక జోన్ 6 కార్యాలయం రెవెన్యూ అధికారులు అత్యదికంగా రికార్డుస్థాయిలో 83.29 కోట్ల రూపాయలను వసూలు చేసి గాజువాక జోనల్ కార్యాలయంను మొదటి స్థానంలో నిలిపారు. మార్చి 31 వ తేదీ నాటికి రూ.69.75 కోట్లు ఆస్తి పన్ను రూ. 13.54 కోట్ల ఖాళీ స్థలం పన్ను వసూలు చేశారు. ఈ పనులు వసూలు కార్యక్రమానికి జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్. శేషాద్రి, అసిస్టెంట్ కమిషనర్ సి.హెచ్. రామనారాయణ, రెవిన్యూ అధికారి ఎమ్. శ్రీకాంత్, రెవెన్యూ టాక్స్ ఇన్స్పెక్టర్లు రెడ్డి మోహన్, కె. శివ, బి. రాజేంద్ర, సచివాలయం అడ్మిన్లు, ప్లానింగ్ సెక్రటరీలు , ఎమినిటీ సెక్రటరీలు తీవ్ర స్థాయిలో కృషిచేసి మొదటి స్థానంలో జోన్-6 గాజువాకను నిలిపారని జోనల్ కమిషనర్ శేషాద్రి,అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రామనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ మార్చి 2025 ఆస్తి పన్ను వసూల్లో రికార్డు స్థాయిలో 83.29 కోట్ల రూపాయలను వసూలు చేసి




గాజువాక జోన్ 6 ను మొదటి స్థానంలో నిలపడం ఎంతో ఆనందకరమైన విషయం అన్నారు. మొదటి స్థానంలో నిలిపిన జీవీఎంసీ రెవెన్యూ అధికారులను, సచివాలయం సిబ్బందిని ఆయన అభినందించారు.

# స్వర్గీయ చిన్న అప్పారావు సేవలు మరువలేనివి




గాజువాక ,ఏప్రిల్ 2, మేజర్ న్యూస్

తిప్పల చిన్న అప్పారావు చిరస్మరణీయులు, ఆయన సేవలు మరువలేనివని గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి అన్నారు. తిప్పల చిన్న అప్పారావు 5 వ వర్ధంతి సందర్భంగా 64వ వార్డు పెదగంట్యాడ ఆటోనగర్ కళాసిలు సంఘం కమ్యూనిటీ హాల్ వద్ద తిప్పల నితీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన తిప్పల చిన్న అప్పారావు వర్ధంతి వేడుకలకు ముఖ్యఅతిథిలుగా పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగరెడ్డి మాట్లాడుతూ తిప్పల చిన్నఅప్పారావు గాజువాక, పెదగంట్యాడ వర్తక సంఘం అధ్యక్షులుగా ఉండి చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు. గురుమూర్తి రెడ్డి మాట్లాడుతూ చిన్నఆప్పారావు వర్తక సంఘం అధ్యక్షులుగా ఉండి ఎన్నో సేవలు చేశారని ప్రజలందరూ మరవలేనివని అన్నారు. అతను చేసిన సేవలకు ఆ దేవుడు ఆశీస్సులు కుటుంబ సభ్యులందరి పైన ఉండాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ తిప్పలు దేవన్ రెడ్డి, 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డి, పెద్ద రెడ్డి గాజువాక వర్తకసంఘం గౌరవ అధ్యక్షులు తిప్పల నితీష్ రెడ్డి ,పెదగ%శీ%ట్యాడ ఆటోనగర్ కళాసిలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా భావనాఋషి భద్రావతి పూజా మహోత్సవం

ఆరిలోవ, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్

జీవీఎంసీ 11వ వార్డు పరిధిలోని ఆరిలోవ ఒకటో సెక్టార్ గాంధీనగర్ లో శ్రీ భక్త మార్కెండేయ పద్మశాలి యువజన సేవా సంఘం సంఘం ప్రతినిధి కాకి గంగ రాజు, సభ్యుల ఆధ్వర్యంలో భావనారుషి భద్రావతి పూజా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆరిలోవ, పరిసర ప్రాంతాల నుంచి సుమారు వెయ్యి మంది పద్మశాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పద్మశాలి సామజిక పెద్దలు కేటరింగ్ రాజు, పప్పు రాజారావు, కులపాక సన్యాసిరావు, సూరిశెట్టి సూరిబాబు, కరణం వెంకటేశ్వరరావు, తెడ్లపు వెంకటేశ్వరరావు, బురిడి కళ్యాణి, వానపల్లి గాయత్రి, కొప్పల రమేష్, కొప్పల రాంకుమార్, అయ్యంకల శ్రీనివాస్, వానపల్లి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనేతరుల అక్రమ కట్టడాలపై ఫిర్యాదు



అరకులోయ, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:

గిరిజనేతరుల అక్రమ కట్టడాలపై ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు మండల తహసిల్దార్ కు బుధవారం ఫిర్యాదు చేశారు.ప్రభుత్వ భూముల్లో బినామీ పేర్లతో విచ్చలవిడిగా సాగుతున్న అక్రమ నిర్మాణాలను నివారించాలని సంఘం నేతలు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు గతుం.బుజ్జిబాబు, కిందంగి. రామారావు, పి.నానిబాబు,పి.రామన్న విలేకరులతో మాట్లాడుతూ అరకులోయ మండల కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న సుంకరమెట్టలో గిరిజనేతర వ్యాపారులు సర్కారు స్థలంలో పక్కా భవన నిర్మాణాలు చేపడుతున్నారన్నారు.సుంకరమెట్టలో ప్రతి ఆదివారం జరిగే వారపు సంత స్థలంలో పక్కాగా భవన నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని, సంత స్థలాన్ని ఆక్రమించుకొని గిరిజనేతర వ్యాపారులు దర్జాగా నిర్మాణాలు చేపడుతున్నట్టు వారు తెలిపారు.సంత స్థలాన్ని కబ్జా చేసి ఎటువంటి అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేపడుతుండడం చట్టరీత్యా నేరమంటూ ఆక్రమణదారులైన గిరిజనేతర వ్యాపారులను సుంకరమెట్ట గ్రామస్తులు నిలదీస్తున్నప్పటికీ ప్రయోజనం లేదన్నారు. ఆదిలోనే గిరిజనేతర వ్యాపారుల అక్రమ కట్టడాలను నిరోధించకపోతే భవిష్యత్తులో గిరిజనేతరుల నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని వారు చెప్పారు.ఈ మేరకు బినామీ నిర్మాణాలపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడుతామని ఫిర్యాదులో పేర్కొన్నట్టు బుచ్చిబాబు,రామారావు, నానిబాబు,రామన్న తెలిపారు

# పక్కా అనుమతులతోనే అపార్ట్మెంట్ నిర్మాణం

## అంబటి హైట్స్ డెవలపర్స్ వివరణ

భీమునిపట్నం, ఏప్రిల్ 02, మేజర్ న్యూస్ : భీమునిపట్నం, కుమ్మరిపాలెం వలంద భూములు సర్వే నంబర్ 13 లో ఉన్నటువంటి భూమిలో శ్రీ సాయి లక్ష్మీ డెవలపర్స్ వారు అంబటి హైట్స్ పేరుతో అపార్ట్మెంట్ ను నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొంతమంది స్థానికులు వ్యక్తిగత కారణాలతో నిర్మాణాన్ని సాఫీగా జరుగకుండా ఆపడానికి అధికారులకు లేని పోని పిటిషన్లు పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని సంస్థ ప్రతినిధులుఅంబటి శంకరరావు, బలభద్రుని చెన్నయ్య శెట్టి తెలిపారు. స్థానిక చిన్న బజార్ లో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అపార్ట్మెంట్ నిర్మాణానికి జి వి ఎం సి మరియు రెరాల వద్ద అన్ని అనుమతులు తీసుకుని తాము ఈ నిర్మాణాన్ని చేపట్టామని వారు తెలిపారు. ఇది వరలో ఒకసారి ఇవి గ్రామ కంఠం భూములు అని స్థానికులు ఫిర్యాదు చేయగా అప్పటి తహసీల్దార్ నుంచి ఇందులో ఎటువంటి ప్రభుత్వ భూమి లేదని, పత్రాలు అన్నీ సరిగానే ఉన్నాయని ఎండార్స్మెంట్ తీసుకోవడం కూడా జరిగింది. తదుపరి నిర్మాణం జరుగుతుండగా మరొకసారి పి జి ఆర్ ఎస్ లో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో కొన్ని పత్రికల్లో వార్త రావడం జరిగింది. దాని నిమిత్తం స్థానిక తహసీల్దార్ ఇచ్చిన నోటీసుల మేరకు వారిని కలిసి తమ యొక్క పత్రాలను మరియు అనుమతులను చూపించడం



జరిగిందని వారు విలేఖరులకు తెలియజేశారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి తాము చేస్తున్న ఈ అపార్ట్మెంట్ పై మాటిమాటికీ ఎటువంటి ఆధారాలు లేకుండా చేస్తున్న ఈ ఫిర్యాదుల వలన తమకు మానసిక అశాంతి కలుగుతోందని వారు వాపోయారు. అందుకే పత్రికా ముఖంగా తమ వాదనను తెలియజేస్తున్నామని చెప్పారు. ఎవరికి ఎటువంటి అనుమానం ఉన్నా ఎప్పుడైనా తమ పత్రాలను వచ్చి పరీక్షించుకోవచ్చని వారు అన్నారు. తమ నిర్మాణానికి ఆటంకం కలిగిస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ శాఖల నుంచి అన్ని రకాల అనుమతులు పొందిన తమ నిర్మాణానికి ఇబ్బందులు రాకుండా చూడాలని స్థానిక అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# జీవో నెంబర్ 45 విధివిధానాలతో నేడు బహిరంగ సభ

గాజువాక, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్

గాజువాక గ్రామంలో అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలములో ఆక్రమణల క్రమబద్ధీకరణ కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్. 45, కి సంబంధించిన విధివిధానాలపై నేడు బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు గాజువాక తహసిల్దార్ తోట శ్రీవల్లి తెలిపారు. బుధవారం నాడు తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫిబ్రవరి 11న ప్రవేశ పెట్టిన జీవో నెంబర్ 45 పై విషయంపై ఏప్రిల్ 3న ఉదయం 11:00 గం.లకు కొత్త గాజువాక జంక్షన్లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ బహిరంగ సభకు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు ,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, విచ్చేయనున్నారని అన్నారు.ఈ బహిరంగ సభలో జీవో నెంబర్45 కి సంబంధించి విధివిధానాలు, తదుపరి కార్యచరణ వివరించడం జరుగుతుందని గాజువాక గ్రామ ప్రజలు అందరు ఈ సభకి హాజరుకావాలని ఆమె కోరారు.

## రూ.3.62 కోట్ల పనులకు గంటా శంకుస్థాపన

భీమునిపట్నం, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ : జీవీఎంసీ పరిధిలోని 3, 4 వార్డుల్లో రూ. 3.62 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం శంకుస్థాపన చేశారు. రూ. 1.91 కోట్ల వ్యయంతో దొరతోట నుంచి కె.జి.బి.వి. స్కూల్ వరకు నిర్మించనున్న బీటీ రోడ్డుకు శ్రీకారం చుట్టారు. అలాగే బాలాజీ హేచరీ నుంచి కె.నగరంపాలెం పరదేశమ్మ ఆలయం వరకు రూ.18.35 లక్షలతో రోడ్డు నిర్మించనున్నారు. కె.నగరంపాలెం పాత పంచాయతీ ఆఫీస్, పెద్ద ఉప్పాడ గ్రామం, టాస్ పార్క్ కాలనీ తదితర ప్రాంతాల్లో రూ. కోటితో రోడ్లు, డ్రెయిన్లు ప్రతిపాదించారు. గొల్లల తిమ్మాపురం లో రూ.49 లక్షలతో కళ్యాణమండపం నిర్మించనున్నామని ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో వి.ఎం.ఆర్.డి.ఎ. ఛైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, జోనల్ కమిషనర్ ప్రేమ ప్రసన్న వాణి, కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, గంటా అప్పలకొండ, కూటమి నాయకులు కె.రామానాయుడు,



గంటా నూకరాజు, పాసి త్రినాథ్, గరికిన కింగ్, నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ మండపాలను పరిశీలించిన గంటా

భీమిలి కె.జి.బి.వి. స్కూల్ సమీపంలోని కొండ పైన నిర్మాణంలో ఆగిపోయిన కళ్యాణ మండపాలను ఎమ్మెల్యే గంటా పరిశీలించారు. గెయిల్ సంస్థ అందించిన రూ.3 కోట్ల సి.ఎస్.ఆర్. నిధులతో రెండు మండపాల నిర్మాణానికి ప్రతిపాదించారు. అయితే ఈ పనులు మధ్యలో ఆగిపోవడంతో మండపాలను సందర్శించారు.




## మంత్రి దృష్టికి గిరిజన సమస్యలు

డుంబ్రిగుడ, ఏప్రిల్ 2 మేజర్ న్యూస్:-

గిరిజన ప్రాంత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి లోకేష్ కు విన్నవించడం జరిగిందని అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు తెలిపారు. ఆయన మార్యద పూర్వకంగా కలిసి గిరిజన గ్రామాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అమలగుడలో కాజ్వే, పరిశీల గెడ్డలో వంతెన, ఇసుకగరువులో బీటీ రోడ్డు మంజూరు చేయాలని విన్నవించామని ఆయన తెలిపారు. టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు పవన్ కుమార్, సీనియర్ నాయకుడు నాయడు పాల్గొన్నారు.

## డుంబ్రిగుడలో పాస్టర్ల శాంతి ర్యాలీ




డుంబ్రిగుడ, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:-

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి నిరసనగా మండల కేంద్రంలో శాంతి ర్యాలీని చేపట్టారు. అనంతరం మూడు రోడ్ల కూడలిలో మానహారాన్ని నిర్వహించి నినాదాలు చేశారు. క్రైస్తవులపై దాడులను అరికట్టి భద్రతను కల్పించాలన్నారు. ఆయన మృతిపై నిజాలు బయట పెట్టి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఆసంఘం కార్యదర్శి తిమోతి, శ్యాముల్, మనష్షే, విన్సెంట్, సుదర్శన్, మార్క్ తదితరలు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 4న విద్యుత్ అంతరాయం

గాజువాక, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్

చిన్న గంట్యాడ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని సెక్షన్33/11 కె.వి, అన్ని 11%ఖు౦% ఫీడర్లలో నిర్వహణ పనులను ఏప్రిల్ 4న శుక్రవారం నాడు నిర్వహిస్తారని చినగంట్యాడ సబ్ స్టేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు. ఏప్రిల్ 4 శుక్రవారం ఉదయం 08:30 నుంచి మధ్యాహ్నం 01:30 వరకు నిర్వహణ పనుల కారణంగా ఈ కింది ప్రాంతాలకు 1. చినగంట్యాడ. 2. చైతన్యనగర్. 3. దత్త సాయి నగర్. 4. కుంచుమాంబ కాలనీ. 5. చినగంట్యాడ ఎస్సీ కాలనీ. 6. ఎర్రగడ్డ కాలనీ 7. శ్రామికనగర్. 8. స్నేహపురి కాలనీ. 9. శ్రీనివాస నగర్ 10. ఎం.ఆర్.ఓ కార్యాలయం, జీవీఎంసీ జోనల్ కార్యాలయం , గాజువాక కోర్టు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని ప్రజలు గమనించి సహకరించవలసిందిగా కోరారు. పైన తెలిపిన వివిధ ప్రాంతాల వినియోగదారులు ఈపీడీసీఎల్ విభాగానికి సహకరించాలని అభ్యర్థించారు.

## జోగినాదుని పాలెం వద్ద వ్యక్తి మృతి.

నర్సీపట్నం ఏప్రిల్ 2 మేజర్ న్యూస్

నర్సీపట్నం పురపాలక సంఘం పరిధిలో తమరాన రాజుబాబు ( చంద్రబాబు), నూకరాజు, 50సం., వెలమ కులం, వజ్రగడ గ్రామం, మాకవరపాలెం మండలం అను అతను జోగినాదుని పాలెం దగ్గరలో రోడ్డు పక్కన ఉన్నటువంటి కాలువ దగ్గర చనిపోయిన కారణంగా పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు వివరాలు సేకరించిన పోలీసులు వారి కుటుంబ సభ్యులు తెలిపిన సమాచారం మేరకు ఇతనికి గత కొంతకాలంగా బాగా ఆల్కహాల్ తాగే అలవాటు ఉన్నది అని వారి కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు మరణం పై ఎటువంటి అనుమానం లేదని బాగా డ్రింక్ చేయడం వల్ల భోజనం సరిగా చేయకపోవడంతో సహజ మరణం గానే భావిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలపడంతో వారి కుటుంబ సభ్యులకు మృతిని అప్పగించడం జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు.

# ఘనముగాప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవ వేడుకలు




గొలుగొండ మార్చి 2 మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలో- ఎ. ఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనముగా ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవ వేడుకలు మరియు ర్యాలీ... ఈ రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎ. ఎల్. పురం లో ఘనముగా ఆటిజం అవగాహన దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి %ఎ.వీ% వరలక్ష్మి గారు సమక్షంలో మరియు ప్రత్యేక ఉపాధ్యాయులు తమ్మిల మాణిక్యం ఆధ్వర్యంలో ఘనముగా జరిగాయి మరియు పాఠశాల నుండి ఎ. ఎల్. పురం జంక్షన్ వరకు ఘనముగా ర్యాలీ నిర్వహించి మరియు ఆటిజం అవగాహన దినోత్సవం యొక్క స్లొగన్స్ అందరికీ తెలియ జేశారు. ఉపాధ్యాయులు , విద్యార్థులు, దివ్యంగ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఏప్రిల్ 2 న ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవ సందర్భముగా ఈ రుగ్మత రావటానికి కారణాలు ఏమిటి? దీని లక్షణాలు, ఆటిజం నుంచి చిన్నారులును బయటికి తీసుకువచ్చేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకురావలో,ఈ పిల్లలకు సైకో థెరపీ, స్పెషల్ ఎడ్యుకేషన్, స్పీచ్ అండ్ లాంగ్వేజ్ థెరపీ, సైకలాజికల్ కౌన్సెలింగ్, పోషకాహారం, ప్రత్యేక శిక్షణ ద్వారా ఆటిజం చిన్నారుల్లో మంచి ఫలితాలు సాధించవచ్చునని తెలియజేశారు. %=ా.ఔ.ఐ% యాక్ట్ ప్రకారం 21 వైకల్యాలు లో ఇది ఒక రక వైకల్యం అని తెలియజేశారు. ఈ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వటం ద్వారా సాధారణ విద్యార్థులు వలె రాణిస్తారని, ఉన్నత శిఖరాలు చేరుకుంటారని తెలియజేశారు. ఇన్ ఛార్జ్ %ఎ.వీ% వరలక్ష్మి గారు,ఈ పిల్లలు లక్షణాలు తెలియజేస్తూ అందరి సహకారం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగముగా దివ్యంగా విద్యార్థులకు పెన్స్, నోట్ బుక్స్, పెన్సిల్ బాక్స్, పండ్లు ఇంచార్జి %ఎ.వీ% గారు చేతులమీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు %ఎ.ఒ% రమణ, రాంకుమార్, రమేష్, దేవుడు, రామరాజు, అచ్చి బాబు, మత్స్య రాజు, బాబు రావు, భారతి మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లింగంపేట నూకాలమ్మను దర్శించుకున్న అసెంబ్లీస్పీకర్ అయ్యన్న దంపతులు



గొలుగొండ మార్చి 2 మేజర్ న్యూస్

గొలుగొండ మండలం లో లింగంపేట పంచాయతీలో గల నూకాలమ్మను దర్శించుకున్న అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వారు సతీమణి పద్మావతీ ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుకల తప్పుతున్న సాంప్రదాయ గ్రామీణ పండుగలకు పూర్వ వైభవం తెచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. బుధవారం గొలుగొండ మండలం లింగంపేట నూకాలమ్మ అమ్మవారిని శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటీ చైర్మన్ కడమంచిలి వరలక్ష్మి దేవాదాయ శాఖ ఈవో దివ్య వేద పండితుల మంత్రోచ్చరణ తో అయ్యన్న దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ క్రమేపి కనుమరుగైపోతున్న గ్రామీణ ప్రాంత జాతరలు, పండుగలు, దేవతలు, గురించి నేటి యువతకు అవగాహన లేకుండా పోతుందని అన్నారు . తొమ్మిది రోజులు పాటు జరిగే ఈ నూకాలమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు .అలాగే రానున్న శ్రీరామనవమి వేడుకలను నియోజకవర్గంలో ఉన్న 101 పంచాయతీలో అత్యంత వైభవంగా నిర్వహించాలని ప్రజలందరికీ ఆయన పిలుపునిచ్చారు. శ్రీరామ నవమిని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తే పంటలు, ప్రజలు, సుభిక్షంగా ఉంటారని పెద్దలు చెప్పే వారన్నారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని దేవాదాయ శాఖ దివ్యకు మండల ఈ ఓ ఆర్ డి కొరుప్రోలు శ్రీనివాస్ కు సూచించారు. ముందుగా జాతరలో ఏర్పాటు చేసిన దుకాణాదారుల కష్టసుఖాలను తెలుసుకుంటూ సతీమణి పద్మావతికి గాజులు, పూజా సామాగ్రిని స్వయంగా అయ్యన్నపాత్రుడు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి చిటికెల తారక వేణుగోపాల్, మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, చోద్యం సర్పంచ్ ఆధపురెడ్డి గోపాలకృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ కొండమంచిలి వరలక్ష్మి, టిడిపి సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ పెట్టుబడి తగ్గించేందుకు సబ్సిడీపై యంత్రాలు



ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ రాజు

రావికమతం ఏప్రిల్ 2 మేజర్ న్యూస్: వివిధ రకాల పంటల సాగులో పెట్టుబడి ని తగ్గించేందుకు రాయితీపై ఆధునిక వ్యవసాయ యంత్రాలను అందజేస్తున్నామని ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ రాజు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మేడివాడకు చెందిన ఇరువురు రైతులకు సబ్సిడీపై మల్టీ క్రాప్ నూర్పిడి యంత్రా లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రబి ఖరీఫ్ పంటల సాగులో పెట్టుబడులు అధికమవుతున్నాయిని పలువురు రైతులు తమ దృష్టికి తీసుకు వచ్చారన్నారు. పెట్టుబడి తగ్గించేందుకు ఆధునిక వ్యవసాయ యంత్రాలు, రాయితీ పై ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. మూడు లక్షల రూపాయలు విలువైన మల్టీ క్రాప్ నూర్పుడి యంత్రానికి ప్రభుత్వం 80 వేల రూపాయలు సబ్సిడీ ఇస్తుందన్నారు. లబ్ధిదారులు సహచర రైతులకు నామమాత్రపు ధర తీసుకొని వివిధ రకాల పంటలను నూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిని డి. రూప, మండల పార్టీ అధ్యక్షుడు రాజానకొండ నాయుడు, గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ,, రావికమతం సూపర్ ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు , రావికమతం సూపర్ సర్పంచ్ గెంజి మోదీ నాయుడు, గల్లా నాని బాబు గొర్ల సాంబశివ, తట్టబంద ఎంపీటీసీ శేషుబాబు, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ మహిళా కళాశాలలో
# ఉచిత శిక్షణా తరగతులు

భీమునిపట్నం, ఏప్రిల్ 02, మేజర్ న్యూస్ : పాలిటెక్నిక్ కళాశాలలలో ప్రవేశానికి నిర్వహించే పాలీసెట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు 03.4.2025 వ తేదీ నుండి 28.04.2025వ తేదీ వరకు భీమునిపట్నం ప్రభుత్వ మహిళా కళాశాలలో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించబడును. మరియు పరీక్ష రాయుటకు కావలసిన కోర్స్ మెటీరియల్ ఉచితంగా ఇవ్వబడును. ఈ అవకాశాన్ని భీమునిపట్నం పరిసర ప్రాంతములలో గల పదవ తరగతి పాస్ అయిన లేదా పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలియచేస్తున్నాము. శిక్షణ సమయము ఉదయం 9.30 నుండి 12.30 వరకు. శిక్షణకు హాజరయ్యే విద్యార్థులు 03.4.2025వ తేదిన కళాశాలకు రావలెను. పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్షకు అప్లై చేసిన లేదా చెయ్యగోరు విద్యార్థులు మాత్రమే శిక్షణకు అర్హులని డాక్టరు సి హెచ్ మురళీకృష్ణ , ప్రిన్సిపాల్, భీమిలి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల వారు తెలిపారు.

## మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధిపనులు ప్రారంభం.



కె.కోటపాడు, ఏప్రిల్ 02( మేజర్ న్యూస్) ఈ నెల 3వ తేదీన( నేడు) పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, జల్ జీవన్ మిషన్ నిధులతో నిర్మించిన మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను మాడుగుల ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ప్రారంభిస్తారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ.ఎ.సాంబశివరావు ఒక ప్రకటనలో స్థానిక విలేకరులకు తెలిపారు. మండలంలోని పాతవలస, దాలివలస, సింగందొరపాలెం, ఎ.కోడూరు గ్రామాల్లో కోటి 61లక్షల 65వేల రూపాయల ఖర్చుతో నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్లు, పశువులకు సామూహిక నీటితొట్టె, పశువుల షెడ్, రక్షిత మంచి నీటి పథకంను ఎమ్మెల్యే సత్యనారాయణ మూర్తి ప్రారంభిస్తారని ఎంపీడీఓ సాంబశివరావు తెలిపారు.

## టీ సరస పల్లిలో రీ సర్వే గ్రామసభ




మునగపాక ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ మండలంలో టి సరస పల్లి గ్రామంలో బుధవారం రెవెన్యూ రీ సర్వే గ్రామసభ మరియు అవగాహన ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమానికి అతిథులుగా మండల తహసీల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు, సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి పాల్గొన్నారు, ఈ సందర్భంగా తహసిల్దార్ ఆదిమహేశ్వర రావు మాట్లాడుతూ టీ సరస పల్లి రెవెన్యూ గ్రామంలో రీ సర్వే లో రైతులందరూ వారి యొక్క భూమి వివరములను, నమోదు చేయించు కోవాలని, సరిహద్దులలో, రైతులు, మందడి రాళ్ల విషయంలో ఎటువంటి తగాదాలు పడకుండా, ఏకాభిప్రాయంతో రెవెన్యూ అధికారులకు సహకరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి పడాల్, సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి, ఎంపీటీసీ మద్దాల వీరు నాయుడు, వీఆర్వో తరుణ్, కూటమి నాయకులు నవీన్, నాగేశ్వరరావు, బాలు, తదితరులు పాల్గొన్నారు

## నేడు రుణాలు పొందే లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

కశింకోట ఏప్రిల్ 2, మేజర్ న్యూస్

నేడు 3న గురువారం ఉదయం 9 గంటల నుండి కసింకోట మండల పరిషత్ కార్యాలయంలో బీసీ, బ్రాహ్మణ, రెడ్డి, వైశ్య, ఈ బీసీ, కాపు కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందుటకు లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వివి రవికుమార్ తెలిపారు. మండలంలోని 27 పంచాయతీల లో చేసుకున్న లబ్ధిదారులకు సబ్సిడీపై రుణాలు పొందుటకు బ్యాంకు అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఈనెల 4న రుణ దరఖాస్తుల దార్లకు ఇంటర్వ్యూలు.

**... ఎంపీడీవో: సాంబశివరావు.**



కె.కోటపాడు, ఏప్రిల్ 02( మేజర్ న్యూస్) బీసీ, ఈబీసీ కార్యాచరణ ప్రణాళిక 2024-25 క్రింద సబ్సిడీతో కూడిన ఋణాల కోసం గత నెల 10వ తేదీ నుండి 25వరకు మండలంలో 32 గ్రామ పంచాయతీల నుండి దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ నెల 4 వ తేదీన మండల ప్రజా పరిషత్( ఎంపీడీవో)కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ ఎ.ఎ.సాంబశివరావు ఒక ప్రకటనలో స్థానిక విలేకరులకు తెలిపారు. దరఖాస్తుదార్లు తమ విద్యార్హతలు, సాంకేతిక అర్హతలు (ఉన్నచో)ఒరిజినల్ సర్టిఫికేట్స్ తో పాటు ధరఖాస్తులు మూడు సెట్లతో వివిధ బ్యాంక్ మేనేజర్స్ నిర్వహించు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని అయన కోరారు. ఇంటర్వ్యూలకు హాజరుకానివారి దరఖాస్తులు తిరస్కరించబడ తాయని ఎంపీడీఓ పేర్కొన్నారు. దరఖాస్తు మూడుసెట్లను ఇప్పటికే ఎంపీడీఓ ఆఫీస్ లో సమర్పించిన వారు మూడుసెట్లను తీసుకురానక్కర్లేదన్నారు. శుక్రవారం ఉదయం 10:00 గంటలకు స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా కె.కోటపాడు, గోవాడ బ్రాంచ్ లవారు, మధ్యాహ్నం 2:00గంటలకు చౌడువాడ, కె.కోటపాడు, ఆనందపురం ఏపీజీవీబీ బ్రాంచ్ ల వారు, లంకవానిపాలెం ఇండియన్ బ్యాంక్ వారు సదరు బ్యాంక్ బ్రాంచ్ నందు సేవింగ్స్ అకౌంట్స్ కల్గిన దరఖాస్తుదార్లందరికీ ఇంటర్వ్యూలు నిరహించనున్నట్టు ఎంపీడీఓ సాంబశివరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రజలు ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఎన్ టి పి సి ప్లేయాష్ (బూడిద) లారీలు



పరవాడ, ఏప్రిల్ 02, మెజర్ న్యూస్:

సింహాద్రి ఎన్టీపీసీ కాలుష్యంతో చుట్టుపక్కల ఉన్న గ్రామాలు కాలుష్యంతో ఇబ్బందులు పడుతూనే ఉన్నాయి. ఇది చాల క ఎన్టీపీసీ నుండి ప్లేయాష్ బూడిద లారీలు లంకెలపాలెం నుండి అసకపల్లి వెళ్లే రోడ్డులో ఈ మధ్యకాలంలో చాలా ఎక్కువగా లారీలు ఓవర్ లోడ్ తో, హెవీ స్పీడ్ తో వెళుతుండడంతో లారీల నుండి బూడిద క్రిందపడి ఆ దారిలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు రోడ్డుకు సమీపంలో ఉన్న ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. ఓవర్ స్పీడ్ తో లారీలు తిరగడమే కాక రోడ్డుపై ఆ తెల్ల బూడిదను జల్లుకొని ఇష్టం వచ్చినట్లు లారీలు తిరుగుతున్నాయి. క్రింద రోడ్డుపై పడి ఉన్న తెల్ల బూడిద పొడిగా మారి సాధారణంగా తిరుగుతున్న వాహనదారులకి కళ్ళల్లో పడి వాహనాలు నడపలేక ఇబ్బంది పడుతున్నారు. తెల్లబుడిద ఈ లారీల ఓవర్ స్పీడ్ కి పైకి గాలిలోకి ఎగరడం వల్ల నిత్యం తిరిగే వాహనదారులు రోడ్డు కనబడక ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. చుట్టుపక్క గ్రామాల ప్రజలు ఈ రోడ్డుపై తిరగాలంటేనే భయాందోళనకు గురవుతున్నారు. ఇంత ఓవర్ లోడుతో లారీలు తిరుగుతున్న సంబంధితఆర్టీవో అధికారులు, పోలీసులు నుండి మాత్రం ఎటువంటి స్పందన లేదు. ఇంత జరుగుతున్న కూడా ఎన్టిపిసి అధికారులు దృష్టికి తరచూ విషయం వెళ్తున్న వాళ్లు పట్టించుకోకుండా కాంట్రాక్టర్ కి కొమ్ముకాస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజా సమస్యల పట్టించుకోవాల్సిన నాయకులకి చీమకుట్టినట్టు కూడా అనిపించడం లేదు. దీనికి అసలు పరిష్కారము జరుగుతుందా లేదా అని ఈ ప్రాంతంలో ప్రజలు నిరసన వ్యక్తం చేస్తూ భారీ ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధపడుతున్నారు. రోడ్డుపై ప్రయాష్ బూడిద ఉన్నప్పటికీని పట్టించుకోని అధికారులు తీరిపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఎన్టిపిసి నుండి తరలిస్తున్న లయస్ లారీలను సక్రమమైన నేతిలో నడిపి రోడ్డుపై ప్రయాస పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# ఆకతాయిల ఆట కట్టించేందుకు 'శక్తి టీమ్స్'

**ఆరుగురు సభ్యులతో ఐదు బృందాలుగా 30 మందితో శక్తి టీమ్స్ ఏర్పాటు.**
**ఒక్కొక్క బృందానికి ఎస్సై నాయకత్వం.**
**హాట్ స్పాట్స్ లను శక్తి టీమ్స్ పర్యవేక్షించాలి.**
**- ఎస్పీ తుహిన్ సిన్హా.**




అనకాపల్లి, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్: జిల్లాలో మహిళలపై జరుగుతున్న దాడులు, ఆకతాయిల వేధింపులను నియంత్రించేందుకు, మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'శక్తి' యాప్ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రత్యేకంగా శక్తి టీమ్స్ ను నియమించామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శక్తి టీమ్స్ నిర్వర్తించే విధులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై బుధవారం దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల పట్ల ఎటువంటి దాడులు, అఘాయిత్యాలు, వేధింపులు లేకుండా చేసేందుకుగాను ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 'శక్తి టీమ్స్' ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, ముఖ్య కూడళ్ళను (హాట్ స్పాట్స్ ను) మఫ్టీలో సందర్శించి, మహిళలను వేధించే ఆకతాయిలను గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు చేపడతరన్నారు. దీనిలో భాగంగా అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, పరవాడ, నర్సీపట్నం పట్టణాలలో ఆరుగురు పోలీసు సిబ్బందితో ఐదు బృందాలుగా మొత్తం 30 మందితో శక్తి టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కొక్క బృందానికి ఎస్సై నాయకత్వం వహిస్తారన్నారు. ఈ బృందాలు మఫ్టీలో విధులు నిర్వహిస్తారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఆపద సమయంలో శక్తి యాప్ కు వచ్చే ఎస్.ఓ.ఎస్.కాల్స్, డయల్ 112/100 కాల్స్ వచ్చిన వెంటనే శక్తి బృందాలు అప్రమత్తమై సకాలంలో సంఘటనా స్ధలంకు చేరుకొని సమస్యలను చట్టబద్ధంగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శక్తి టీమ్స్ ను ఆదేశించారు. మహిళలకు రక్షణగా ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి మొబైల్ యాప్ పట్ల ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించి, వారి మొబైల్స్ లో యాప్ నిక్షిప్తం చేయడం, రిజిస్ట్రేషను చేయాలన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ ఏవిధంగా పని చేస్తుందన్న విషయాన్ని విద్యార్థిని లకు, మహిళలకు వివరించాలన్నారు. ఈ బృందాల పని తీరును జిల్లాలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ పర్యవేక్షిస్తారని, మహిళా పి.ఎస్ డీఎస్పీ ఇ.శ్రీనివాసులు నోడల్ అధికారిగా ఉంటారన్నారు. అంతేకాకుండా శక్తి టీమ్స్ ను రాష్ట్ర డిజిపి కార్యాలయం కూడా పర్యవేక్షిస్తుందని, వారి ఆదేశాల మేరకు పనిచేయాల్సి ఉంటుందని శక్తి టీమ్స్ కు దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, మహిళా పి.ఎస్ డీఎస్పీ ఇ.శ్రీనివాసులు, సి.ఐ చంద్రశేఖర్, ఎస్సై మనోజ్ కుమార్, శక్తి టీమ్స్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బారులో రెవెన్యూ సమస్యలపై ఫిర్యాదులు వెల్లువ



రావికమతం ఏప్రిల్ 2 మేజర్ న్యూస్: చోడవరం ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ రాజు ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ముఖ్యమంత్రి ఆదేశం మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండలంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, కార్యకర్తలు విరివిగా తరలివచ్చారు. వీరిలో అధిక శాతం ఉంది రెవెన్యూ సంబంధిత సమస్యలపై లిఖిత పూర్వకమైన ఫిర్యాదులు అందజేశారు. అలాగే రోడ్లు డ్రైనేజీలు లకు నిధులు కేటాయించాలని కోరారు. దరఖాస్తులను ఎమ్మెల్యేకే ఎస్ ఎన్ రాజు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి ఒక్క దరఖాస్తు కు ప్రధాని అక్రమంగా పరిష్కరిస్తారని చెప్పారు. గత ప్రభుత్వం అభివృద్ధి పనులను విస్మరించినందున గ్రామాలు, పట్టణాలు పూర్తిగా వెనుకబడి పోయాయిని దరఖాస్తుదారులకు ఎమ్మెల్యే వివరించారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టినట్టు ఉంచి గ్రామీణ ప్రాంతాల రోడ్లు డ్రైనేజీలు తదితర మౌలిక సౌకర్యాలకు నిధులు మంజూరు చేస్తున్న విషయం తెలిసిందే నన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజన కొండనాయుడు , వేపాడ నాగేశ్వరరావు గెంజి మోదీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సంపత్ పురం వాటర్ ప్రాజెక్ట నుసందర్శించిన కొణతాల



అనకాపల్లి ప్రతినిధి ,ఏప్రిల్ 02 ,మేజర్ న్యూస్: అనకాపల్లి కసింకోట మునగపాక మండలాలలో అన్ని గ్రామాలకు త్రాగునీరు అందిస్తున్న వాటర్ ప్రాజెక్ట్ ను అధికారులతో కలిసి సందర్శించి, ఆర్డబ్ల్యూఎస్ ప్రాజెక్ట్ డి ఇ విజయలక్ష్మి , ఏఈ సుమా గారు, ఆర్డబ్ల్యుసి డి ఈ, ఏ ఇ తో కలిసి సమీక్షించారు .మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ 2004నుండి 2009 మధ్య కాలంలో కొణతాల రామకృష్ణ మంత్రిగా ఉన్నప్పుడు కసింకోట, అనకాపల్లి, మునగపాక గ్రామాలకు త్రాగునీరు అందించాలి అనే ఉద్దేశంతో... సంపత్ పురంలో మెగా వాటర్ ప్రాజెక్టును మంజూరు చేయించారు. ఆ ప్రాజెక్టు పరిస్థితి ఏ విధంగా ఉన్నదని కుటమీ నాయకులను పరిశీలించమని అన్నారు సంపత్ పురం మెగా వాటర్ ప్రాజెక్టుకు కోటి రూపాయలు నిధులను మంజూరు చేయించి.. ఈరోజు ఆ ప్రొజెక్ట సందర్శించి సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ అనకాపల్లి, కసింకోట మండలాలలో ఉన్న సు మారుగా 28 గ్రామాలకు ఇప్పటివరకు కూడా ఈ ప్రాజెక్టు వాటర్ సరిగా అందకపోవడం పైన అధికారులతో చర్చించి కోటి రూపాయలు శాంక్షన్ చేయించరు ఈ కోటి రూపాయలు పనులు తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు .వేసవికాలంలో అనకాపల్లి నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు తాగునీరు అందించాలి అనే ఉద్దేశంతో ఆర్డబ్ల్యూఎస్ ప్రాజెక్ట్ డి ఈ ఏ ఇ ల తో కలిసి సందర్శించి.. వారితో సంపత్ పురం వాటర్ ప్రాజెక్ట దగ్గర సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే పరీక్షలకు ఉచిత శిక్షణ

### రామ్కీ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీకాంత్

పరవాడ ఏప్రిల్ 02 మేజర్ న్యూస్

రైల్వే ఉద్యోగాలలో యువతకు ఉచిత శిక్షణ ఇవ్వాలని నిర్ణయించామని రాంకీ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్నిరైల్వేలో ఉద్యోగాల భర్తీకి అవసరమైన శిక్షణను రామ్కీ ఫౌండేషన్, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ గ్రీన్ల్యాండ్స్ సంస్థలు ఉచితంగా అందించనున్నాయని నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ మేరకు ఆయా సంస్థల ప్రతినిధులు ఎం.వి.రామిరెడ్డి, గద్దె భాస్కర్, ప్రొఫెసర్ లక్ష్మీకుమారి ఒక ప్రకటన విడుదల చేశారు. రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు గ్రూప్ డి పరీక్ష ద్వారా ఖాళీలు భర్తీ చేయనున్న నేపథ్యంలో నిరుద్యోగ యువతకు ఇదో సువర్ణావకాశమని వారు పేర్కొన్నారు. ఈ నెల 5వ తేదీన రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ నగరాల్లో అర్హత పరీక్ష నిర్వహించనున్నారు. విజయం సాధించిన అభ్యర్థులకు శ్రీధర్ సీసీఎఫ్ సంస్థ నేతృత్వంలో 3-4 నెలలపాటు హైదరాబాదులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. అర్హత సాధించిన అభ్యర్థులకు శిక్షణతోపాటు వసతి, భోజనం, స్టడీ మెటీరియల్ ఉచితంగా ఇస్తారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, విజయవాడ, కర్నూలుల్లో వంద మార్కులకు నిర్వహించే అర్హత పరీక్షను 90 నిమిషాల్లో రాయాల్సి ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ టెలిగ్రామ్ గ్రూపును ఫాలో కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు రామ్ కీ ఫౌండేషన్ ప్రతినిధి రేష్మ 919515658033 ను సంప్రదించవచ్చు.

# సీతారాముల కళ్యాణానికి రాటఉడుపు కార్యక్రమం



పరవాడ , ఏప్రిల్ 02 ,మేజర్ న్యూస్:

గ్రామంలో శ్రీరామ నవమి వేడుకల మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం రామాలయం వద్ద కళ్యాణ రాట ఉత్సవంలో పరవాడ మండలం ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు పాల్గొని పందిరి రాట వేశారు.అనంతరం రామాలయంలో విశేషమైన పూజలు జరిపి ఈ తెలుగు కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా ఉదయం నుండి శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవ అంగరంగ వైభవంగా జరుగుతుంది అని తెలియజేశారు. పరవాడ సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు దంపతులు నిర్వహణలో సీతారాముల కల్యాణోత్సవం జరుగుతుందని, అలాగే మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం, అదేరోజు సాయంత్రం గ్రామ పురవీధుల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య కోలాటం తో స్వామివారి ఊరేగింపు ఉంటుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమాలలో ఎవన్మంది భక్తకోటి ప్రజలు అందరూ పాల్గొని సీతారాముల కృపకటాక్ష విక్షణాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, ఉపసర్పంచ్ బండారు రామారావు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, టిడిపి అధికార ప్రతినిధి పైల రామచంద్రరావు, వార్డు మెంబర్ గండి ఈశ్వరరావు,పైల అప్పలనాయుడు సత్యవేణి, సిరపరపు అయ్యబాబు, పైల అప్పారావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ ఆటిజం దినోత్సవం వేడుకలు

కశింకోట,ఏప్రిల్ 2, మేజర్ న్యూస్: మండల పరిషత్తు ప్రధాన పాఠశాల మెంబర్ 2 పాఠశాల కశింకోట భవిత కేంద్రం లో ఆటిజం దినోత్సవం జరపడం జరిగింది. ఈ సందర్భంగా ఆటిజం అంటే న్యూరో లాజికల్ డిజార్డర్. ఇది మెదడు అభివృద్ధి లోపాలు ఆటిజం రావడానికి జన్య పరమైనవి కొన్ని ఉన్నప్పటికీ ఖచ్చితమైన కారణాలు ఇంతవరకు కనుగొనలేదు. ఆటిజం వ్యాధి కాదు, ఈ సందర్భంగా అవగాహన కల్పించడానికి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ కి మండల పరిషత్తు ప్రధాన పాఠశాల మెంబర్ 2 ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. రాము నాయుడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయులు కె. వెంకటేశ్వరరావు, భవిత ఉపాధ్యాయులు ఎం.వి. రమణమ్మ, ఎస్. దీప, దివ్యాంగ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ ఆటిజం అవగాహన సదస్సు



పరవాడ, ఏప్రిల్ 02 ,మేజర్ న్యూస్:

ఈరోజు ప్రపంచ జాతీయ ఆటీజం అవగాహన సదస్సు పరవాడ భవిత కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పరవాడ దివ్యాంగ విద్యార్థులకు బస్ పాసులు క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారిణి జి. సాయి శైలజ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ శైలజ మాట్లాడుతూ ఆటిజం గురించి జాగ్రత్తలు అవగాహన గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో 25 మంది దివ్యాంగ విద్యార్థులకు బస్సు పాసులు అందించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఆర్టీసీ డిపో నుండి సిహెచ్ ధనలక్ష్మి, వై వి ఎస్ కుమార్ వచ్చి వికలాంగుల ధ్రువీకరణ పత్రాలను తనిఖీ చేసి బస్ పాసులు ను అర్హులకు అందించారు ఈ కార్యక్రమంలో దివ్యాంగులు, వారి తల్లిదండ్రులు, భవిత ఉపాధ్యాయులు టి కుమారి, జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ బియ్యం పట్టివేత

ఆనందపురం ఏప్రిల్2 మేజర్ న్యూస్

రేషన్ బియ్యం తరలిస్తున్న బులోరా వాహనాన్ని బుధవారం తెల్లవారుజామున భీమిలి క్రాస్ రోడ్డు వద్ద ఆనందపురం పోలీసులు పట్టుకున్నారు సిఐ చింత వాసు నాయుడు, సివిల్ సప్లై డిటి శ్రీనివాసరావుఅందించిన వివరాలు ఇలా ఉన్నాయి అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారన్న పక్క సమాచారం మేరకు బుధవారం విశాఖపట్నం నుండి ఆనందపురం వైపు వస్తున్న బొలేరో వ్యాన్ తనిఖీలు చేయగా నాలుగు టన్నుల రేషన్ బియ్యం గుర్తించిఈ బియ్యాన్ని కేజీ పది రూపాయలకు కొని ఆనందపురం పరిసర ప్రాంతాల్లో విక్రయించనున్ననట్లు వ్యాన్ డ్రైవర్ పేర్కొన్నారని తెలిపారు ఈ మేరకు సివిల్ సప్లై డిటి శ్రీనివాస్ సమక్షంలో రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి సివిల్ సప్లై అధికారులకు అందజేసినట్లు సిఐ తెలిపి కేసు నమోదు



చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వాసు నాయుడు తెలిపారు

## నేడు బిసి కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు.

### ఎంపీడీవో కె.వసంతకుమార్.

పలాస,ఏప్రిల్ 02,మేజర్ న్యూస్.

నేడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 10 గంటలకు బిసి కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కె. వసంత కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని 16 సచివాలయలు పరిధిలో బిసి కార్పొరేషన్ రుణాలకు 427 మంది దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. లబ్దిదారులు ఇంటర్వ్యూలకు వచ్చే సమయంలో తమతో పాటు నూతనంగా తయారు చేసిన తరగతి,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు,ఆధార్,రేషన్ కార్డులు, పాస్ పోర్ట్ సైజు ఫొటో తప్పనిసరిగా తీసుకురావాలన్నారు.ఇంటర్వ్యూలకు అధికారులతో పాటు బ్యాంకు అధికారులు హాజరు అవుతారని తెలిపారు.ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రెసిడెన్షియల్ ప్రవేశ పరీక్ష వాయిదా..



నరసన్నపేట ఏప్రిల్ 2 మేజర్ న్యూస్: డాక్టర్ బి ఆర్ ఎ సి ఎస్ డబ్ల్యు ఆర్ జూనియర్ కళాశాల (బాలికలు) తామరపల్లి నందు 2025 26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి ప్రవేశాలకు గాను ఏప్రిల్ ఆరవ తేదీన జరగబోయే ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 13వ తేదీకి వాయిదా వేయబడింది అని కళాశాల ప్రిన్సిపల్ ఆర్.వి. కృష్ణ తార తెలియజేశారు. ఈ విషయాన్ని పరీక్షకు హాజరు కాబోయే విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు గమనించాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



## నాటు సారాయి కు దూరంగా ఉండాలి.

పలాసఏప్రిల్ 02, మేజర్ న్యూస్.

నాటు సారాయి కు దూరంగా ఉండాలని కాశీబుగ్గ ఎక్సైజ్ ఎస్సై షేక్ సైదాబి అన్నారు. పలాస మండలం రెంటికోట,సవరపేటలో బుధవారం సాయంత్రం 2.0 నవ వసంతం కార్యక్రమంలో భాగంగా నాటు సారాయి పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటుసారా సేవించడం ద్వారా ఆరోగ్యం పాడవుతుందన్నారు. ప్రభుత్వం నాటు సారాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. గ్రామాల్లో నాటు సారాయి విక్రయాలు చేపట్టిన,తయారు చేసిన అటువంటి వారి పై కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు రవి కుమార్, సద్గుణ బాబు,పంచాయితీ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి ఊడికలపాడులో శ్రీరామనవమి ఉత్సవాలు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్: మండలంలోగల చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామంలో ఈనెల 4వ తేదీ శుక్రవారం నుంచి 6వ తేదీ ఆదివారం వరకు శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించటం జరుగుతుందని ఆలయ ధర్మకర్త సనపల కరుణ్‌కుమర్ అన్నారు. మొదటి రోజు శుక్రవారం ఉదయం 8గంటల నుంచి మేళతాళాలతో కోలాటాల మధ్య స్వామివారి తీరువీధి, అనంతరం గాయత్రీ మహాయజ్ఞం నిర్వహించటం జరుగుతుందని, శనివారం మహిళలచే స్వామివారికి కుంకుమ పూజలు, ప్రత్యేక పూజలు, ఆదివారం ఉదయం 9 గంటలనుంచి వేదపండితులు సుసరాపు చంద్రశేఖరశర్మ ఆద్వర్యంలో సీతారామ కళ్యాణంను 15 మంది జంటలచే ఘనంగా నిర్వహించటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ మూడు రోజులు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని అలాగే ఆదివారం మద్యాహ్నం 12 గంటనుంచి మహా అన్నసమారాధన నిర్వహించటం జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాధం స్వీకరించాలని గ్రామస్థులు, ఆలయ కమిటి సభ్యులు కోరారు.

## మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జయంతి ప్రసాద్

కోటబొమ్మాళి, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జయంతి ప్రసాద్ బుధవారం బాద్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన కె. ఫణీంద్రకుమార్ తన వ్యక్తిగత కారణాలు వల్ల తమ విధులకు శెలవులు పెట్టడంతో ఆయన స్థానంలో సంతబొమ్మాళి ఎంపీడీవోగా పని చేస్తున్న జయంతి ప్రసాద్ ఎంపీడీవో (ఎఫ్ఏసీ)గా బాద్యతలు స్వీకరించారు. ఈయనకు మండల పరిషత్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## ఆటిజం పిల్లలపై అవగాహన ర్యాలీ



కోటబొమ్మాళి, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:బుధవారం ప్రపంచ ఆటిజం దినోత్సవం సందర్భంగా స్థానిక భవిత కేంద్రంలో ర్యాలీ నిర్వహించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. సాధారణ శిశువుకు 3 నెలలు వచ్చినప్పటి నుంచే తల్లిని గుర్తుపడంతో పాటు చూపుతో చూపు కలుపుతారు, కళ్లలో కళ్లు పెట్టి నవ్వితే నవ్వుతారు. అయితే ఆటిజం పిల్లల్లో చూపు మామూలుగానే ఉంటుంది కానీ తల్లిదండ్రులను గుర్తుపట్టలేరు, వినికిడి సాధారణంగానే ఉంటుంది కానీ పేరు పెట్టి పిలిస్తే మన వైపు చూడరు. ఆటిజం'లో ఇదొక ప్రధాన లక్షణమని మన దేశంలో దాదాపు 2 శాతం పిల్లలు ఈ రకమైన జబ్బుతో బాధపడుతున్నారని వీరికి తల్లిదండ్రులే ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని మండల విద్యాశాఖాదికారి ఎల్వీ ప్రతాప్ అన్నారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం సిబ్బంది దేవమణి, శరత్‌చంద్ర, ఫిజియోథెరపి వైద్యులు డాక్టర్ జి. కిరణ్ , ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడా...ఏయూలో ట్యూషన్ చెప్పించుకో...!

### క్యాంప్ రాజకీయాలు మొదలెట్టిందే వైసీసీ...! మాజీ మంత్రి గుడివాడకు ఏం తెలుసు కలెక్టర్‌కు ఫిర్యాదుపై మండిపడ్డ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్



విశాఖపట్నం, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్ :

విశాఖ మేయర్ అవిశ్వాసంపై మాజీ మంత్రి వైసిపి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్ ఆంధ్రా యూనివర్సిటీ పొలిటికల్ లేదా లా డిపార్ట్ మెంట్ ప్రొఫెసర్ దగ్గర ట్యూషన్ చెప్పించుకుంటే మంచిదని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. ఈ మేరకు బుధవారం ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం విశాఖ జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదుపై తీవ్రంగా ఆక్షేపించారు. జీవీఎంసీ లో జరుగుతున్న ప్రక్రియ మీద తమరికి ఏమైనా అవగాహన ఉందా అని ప్రశ్నించారు. జీవీఎంసీలో జరుగుతోంది ఎన్నికలు కాదు ... అవిశ్వాస తీర్మానం..కూటమి కార్పొరేటర్లు ఇచ్చిన మేయర్ పై అవిశ్వాస తీర్మానం మాత్రమేనని చెప్పారు. జిల్లా కలెక్టర్ గా, జీవీఎంసీ ఇంచార్జి కమిషనర్‌గా ఎం ఎన్ హరింధిరా ప్రసాద్...జీవీఎంసీలో కన్వీనర్‌గా సమావేశం ఏర్పాటు చేస్తున్నారని అంతే కానీ ఎన్నిక నిర్వహించడం లేదని వివరించారు. ఎన్నిక అంటే కేంద్ర ఎన్నికల సంఘం లేదా రాష్ట్ర ఎన్నికల సంఘం చేయాలని అది కూడా తెలియకుండా మాట్లాడుతున్నారంటూ ఎద్దేవా చేశారుఎ. సరే...ఇప్పుడు మీ వైసిపి కార్పొరేటర్లకు రక్షణ కావాలి అంటున్నారు...వాళ్ళు ఎక్కడ ఉన్నారు క్యాంప్ రాజకీయం మొదలు పెట్టింది మీరు...సెక్యూరిటీ ఇవ్వాలి అంటే బెంగుళూర్ లోటస్ పాండ్‌లో ఉన్న కార్పొరేటర్లుకు ఇవ్వాలా... కర్ణాటక పోలీసులు ఇవ్వాలా... ఏపీ పోలీసులు ఇవ్వలా... మీ కాంప్ లో ఉన్న వారికి రక్షణ లేదు అంటే మీ నుంచి ప్రాణ హాని ఉందా.. ఏమో చెప్పలేం...బాబాయి ని లేపేసిన ఘనత...తల్లిని పార్టీ నుంచి తోసేసిన వారు...చెల్లి పై కేసు పెట్టిన ట్రాక్ రికార్డ్ ఉన్న వారు...మీ పార్టీలో ఉన్నారని దుయ్యబట్టారు. అందుకే పోలీసులకు మేమే ఫిర్యాదు చేస్తామని... వైసిపి కార్పొరేటర్లు ఎలా ఉన్నారు వారికి ఏ హాని లేదు కదా అని...చివరికి బడ్జెట్ మీటింగ్ కు కూడా రాకుండా ఏమైపోయారు అంటే...మాకు భయంగా ఉంది...పోలీసులు విచారణ చెయ్యాలి...కూటమి పార్టీ మీద ఎలా పడితే అలా బురద జల్లే ప్రయత్నం మానుకోవాలి అంటూ హెచ్చరించారు. జీవీఎంసీ లో ఏం జరుగుతుందో...ఈ నెల 19 సాయంత్రం అన్ని లెక్కలు తేలతాయని... ఆరోజే అందరి చిట్టాలు బయట పడతాయన్నారు. ఎంపీటీసీ ఎన్నికల్లో కుటుంబాలను కిడ్నప్ చేసి నామినేషన్ విత్ డ్రా చేసినప్పుడు ఈ పారదర్శకత ఏమైందని నిలదీశారు....జగన్ రెడ్డి...సజ్జల రెడ్డి...పెద్ది రెడ్డి...వై వి సుబ్బారెడ్డి...విజయసాయి రెడ్డి...మీ ఎంపి ఎంవీవీ కొట్టేసిన ఆస్తులు కోసం మాట్లాడు అమర్...విశాఖలో రూ. పది వేల కోట్ల భూములు ఒక్కో నేత మింగారని ..మీరు లులు కోసం మాట్లాడుతున్నావ్...నీ గురువు...11 ఎకరాలు...విషయంలో సొమ్ములు పోయాయి ఏం సెత్తమ్ అన్నారు మరి అప్పుడే అడగలేదు నువ్వు ..రెడ్ బుక్ రాజ్యాంగం ఉందని చెప్తున్న అమర్ కి రాజారెడ్డి రాజ్యాంగం కావాలా...పోలీసులు తోత్తులుగా మారారు అంటున్న అమర్ కి రఘురామ కృష్ణరాజును లాటిలతో కొట్టడం... నడి రోడ్ మీద...డాక్టర్ సుధాకర్ బట్టలు విప్పిన పోలీసులు కనపడలేదా.. బెంగుళూర్ లోటస్ పాండ్ లో కార్పొరేటర్లు ను పెట్టి కాపలాకు ఆంధ్రా పోలీసులు కావాలని అడగడం సిగ్గు చేటు...ఆ వంక న జగన్ కు సెక్యురిటి అడుగుతున్నారా...చెప్పాలి అమర్ అంటూ నిలదీశారు

# మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా.



పలాస,ఏప్రిల్ 02,మేజర్ న్యూస్.

మత్స్యకారులకు ఎల్లవేళలా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్ల పేట గ్రామానికి చెందిన ఇద్దరు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లి మృత్యువాత పడగా,వారి కుటుంబాలను ఎమ్మెల్యే శిరీష బుధవారం ఓదార్చి,ఎక్స్ గ్రేషియా ప్రకటించారు.ఒక్కో మృతుని కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ. 5 లక్షలు, %జవీ=ఖీ% నుంచి మరో రూ. 5 లక్షలు ప్రకటించారు.అంతకుముందు ఆ గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాలను కలసి ఓదార్చారు.మంగళవారం రాకాసి అలల ధాటికి గల్లంతైన ఇద్దరు మత్స్యకారులు మృతదేహాలు బుధవారం తీరానికి కొట్టుకొచ్చాయి.విషయం తెలుసుకున్న పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఘటనా స్థలానికి చేరుకుని,మృతదేహాలను పరిశీలించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరుపున సహాయం ప్రకటించారు.అలాగే సాయంత్రం ఆ గ్రామాన్ని సందర్శించి, బోల్తాపడి పాడైన బోటుకు రూ. 50 వేలు పరిహారం,ఇంజిన్,వలలు అందజేశారు. ఘటనపై సమాచారం అందించిన వెంటనే స్పందించి ఎక్స్ గ్రేషియా ప్రకటించిన సీఎం చంద్రబాబు నాయుడు తో పాటు రాష్ట్ర eTÔáà« XæK eT+çÜ కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడులకు బాధిత కుటుంబాల తరఫున ఎమ్మెల్యే శిరీష కృతజ్ఞతలు తెలిపారు



## నక్కపల్లి వారపు సంతలో అగ్నిప్రమాదం

నక్కపల్లి: విశాఖ,అనకాపల్లి జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు పొందిన నక్కపల్లి వారపు సంతలో బుధవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్రతి శుక్రవారం ఎండు చేపలు, కూరగాయలు ఇతర వ్యాపారాలు జరుగుతాయి. ఇందుకుగాను వ్యాపారస్తులు పూర్వం నుంచి పాకలు నిర్మించుకొని వ్యాపారం సాగిస్తుంటారు. అయితే బుధవారం అగ్నిప్రమాదం సంభవించినప్పుడు వ్యాపారులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పాకలన్నీ దగ్ధమయ్యాయి.

## నక్కపల్లి అగ్ని ప్రమాదంపై స్పందించిన హెూం మంత్రి వంగలపూడి అనిత



నక్కపల్లి :నక్కపల్లి వారపు సంత అగ్ని ప్రమాదం పై హెూమ్ మంత్రి అనిత ప్రమాదం జరగడం భాధకారమని అన్నా రు.విపత్తు నిర్వాహణ శాఖ ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడిన మంత్రి,తక్షణమే సహయక చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి ఆదే సించారు.స్థానిక నేతలు కూడా సహయక చర్యల్లో పాల్గొవాలన్నారు.ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంద నిహెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు.

# అనాధ వృద్దునికి ఖలీల్ బాబు చేతులపై అంత్యక్రియలు..



విజయనగరం టౌన్ , ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ :ఆయన చూపులు ఎప్పుడూ అభాగ్యులైన అనాథ వృద్ధులను అన్వేషిస్తూ ఉంటాయి. ఆయన హృదయం ఎప్పుడూ వారి కడు దీన స్థితిని చూసి విలపిస్తూ ఉంటుంది. ఆయన గళం ఎప్పుడూ వృద్ధ తల్లిదండ్రులను అనాధులుగా వదిలేయ వద్దని ఘోషిస్తూ ఉంటుంది. ఆయన హస్తం ఎప్పుడూ అనాథ వృద్ధుల సేవలో తరిస్తూ ఉంటుంది. కరుణ, దయ ఆయన కంఠ ఆభరణాలు కాగా, సేవ, సమాజ హితవు ఆయన చేతి భూషణాలు. ఆయనే మహోన్నత మానవతావాది సూఫీ ఆధ్యాత్మిక, సామాజిక సేవా మార్గదర్శి డాక్టర్ మొహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ సాబిరీ (ఖలీల్ బాబు)." ఒక వైపు తమ తండ్రి సూఫీ మహనీయులు అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా వారి ఆధ్యాత్మిక పరంపరలో నిత్య అన్న సమారాధనను నిర్విరామంగా నిర్వహిస్తూ, మరో వైపు బాబా వారి ఆశయ మార్గదర్శకంలో ఏటికే సంస్థ పేరిట వెలుగు - అనాథ వృద్ధాశ్రమాన్ని స్థాపించి తద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రాంతాలు, రాష్ట్రాలకు అతీతంగా ఎక్కడైనా రోడ్లపై తమకు కనిపించే అభాగ్యులను చేరదీయడం, అనాధులుగా నడి వీధుల్లో విడువబడ్డ వృద్ధులను గుర్తించి వారిని విజయనగరం ఖాదర్ బాబా దర్బార్ ఆవరణలో గల ఏటికే వెలుగు వృద్ధాశ్రమానికి తీసుకు వచ్చి వారిని భోజన వసతితో పాటు వైద్య చికిత్సలు వంటి సేవలు అందించడం ఖలీల్ బాబు దైనందిన చర్య. అంతేకాకుండా తమ ఆశ్రమంలో చనిపోయిన వృద్ధులకు తానే కొడుకుగా వారి వారి ఆచారాల ప్రకారం అంత్య క్రియలు నిర్వహించి వారి అంతిమ యాత్రను ఘనంగా నిర్వహిస్తూ ఆ వృద్ధుల పట్ల తనకున్న అమితమైన ప్రేమానురాగాలను చాటుకుంటున్న ఖలీల్ బాబు తాజాగా మరోసారి తన మానవతా హృదయాన్ని ఆవిష్కరించుకుని సమాజానికి ఆదర్శంగా నిలిచారు. ఏటికే వెలుగు అనాథ వృద్ధాశ్రమంలో ఒడిశాకు చెందిన భోళా శంకర్ అనే తొంబై ఏడేళ్ళు వృద్ధుడు పదేళ్లుగా ఆశ్రయం పొందుతున్నారు. ఆయనకి తన సొంత కొడుకులా ఖలీల్ బాబు సేవలు అందిస్తూ ఎంతో మమకారంగా చూసుకున్నారు. ఐతే వృద్ధాప్యం వల్ల కలిగిన అనారోగ్య సమస్యలతో వృద్ధుడు భోళా శంకర్ బుధవారం సాయంత్రం స్వర్గస్తుడయ్యారు. దీంతో అతడితో ఉన్న తన అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఖలీల్ బాబు కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన భౌతిక కాయానికి ఘ నంగా అంత్య క్రియలు నిర్వహించాలని సంకల్పిం చారు. ఆశ్రమం నుంచి ఒక ప్రత్యేక వాహనంలో దాసన్న పేట స్వర్గధామానికి ఆశ్రమ సేవకులు, బాబా భక్తులతో కలిసి వృద్ధుడు భోళా శంకర్ భౌతిక కాయాన్ని తరలించారు. అక్కడ అతడి హిందూ ఆచార సంప్రదాయం ప్రకారం తానే ఒక కుమారునిలా వృద్ధుని చితికి నిప్పంటించి తన మానవత్వాన్ని మరోసారి చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖలీల్ బాబు తనయుడు అహమ్మద్ బాబు, దర్గా ముజాఫర్ బాబా, ఖాదర్ బాబా భక్తులు, సేవకులు రంగారావు బాబాయ్, డాక్టర్ పీవీ గోపాల రాజు మాష్టర్, జుజ్జూరు ఖాదర్, నాగూర్ , జర్నలిస్ట్ జైరాజ్, జ్ఞానేశ్వర్, నాయుడు, స్వామి, సూరిబాబు, నాగేశ్వర్ మాష్టర్, రాము, శ్యామ్ తదితరులు భోళా శంకర్ భౌతిక కాయానికి నివాళులర్పించారు.

## పదవీ విరమణ వృత్తికే కాని సేవకు కాదు ఐయుకేయఫ్ కన్వీనర్ మమ్ముల

రామభద్రపురం, ఏప్రియల్ 2(మేజర్. న్యూస్ :ఉద్యోగంలో నిభందనలు మేరకు ప్రభుత్వం నిర్దేశించిన వయసు ప్రకారం పదవీ విరమణ తప్పదని,ప్రజా సేవకయితే విరమణ ఉండదని ఇంటర్నేషనల్ యునైటెడ్ కలాం ఫౌండేషన్ ఏపి అద్యక్షుడు మమ్ముల తిరుపతిరావు అన్నారు.బుధవారం ఉదయం స్థానిక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ మాష్టారు డర్రు రాజు పదవీ విరమణ సత్కార సభ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే.కామేశ్వరరావు అద్యక్షతన ఉపాధ్యాయులు,కార్యాలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజు మాష్టారు మిత్రులు,సన్నిహితులు, కుటుంబ సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.పాచిపెంట మండల విద్యాశాఖాధికారి జోగారావు, సామాజిక సేవకుడు క్రుష్ణాజీ,మరడాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి తిరుపతిరావు,ఆరికతోట,రొంపల్లి ప్రధానోపాధ్యాయులు,ఆయన కుమారుడు తదితరులు మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడారు.అనంతరం రాజు మాష్టారు దంపతులను వేద మంత్రాల మధ్య ఘనంగా సత్కరించారు.రాజు మాష్టారు మాట్లాడుతూ ఇంత ఘనంగా పదవీ విరమణ సత్కారాన్ని ఏర్పాటు చేసిన తన తోటి ఉపాధ్యాయ బ్రుందానికి,మిత్రులకు,తన కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.కవి, రచయిత, స్థానిక పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కిలపర్తి దాలినాయుడు వ్యాఖ్యాతగా వ్యవహరించి తన స్వీయ రచనలో వ్రాసిన సన్మాన పత్రాన్ని చదివి సమర్పించారు.ఆహ్లాదకరంగా మద్య మధ్యలో ఆయన చేసిన వ్యాఖ్యానాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.పాఠశాల విద్యార్థినులు చేసిన డాన్స్, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకొని ఆధ్యాంతం వేడుకుగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి ఆర్.ప్రభాకరరావు, ఇన్చార్జి యమ్.నాగభూషణరావు,డోకల రఘురాంనాయుడు,సువ్వాడ వేంకట అప్పలనాయుడులతో పాటు గుర్రాల ఈశ్వరరావు, రుద్రాక్షల త్రినాథ్,చల్లా ఈశ్వరరావు, సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## అవిశ్వాస తీర్మానానికి అనుమతి ఇవ్వండి:

**జిల్లా కలెక్టర్ ను వ్రాత పూర్వకంగా**
**అనుమతి కోరిన టిడిపి కౌన్సిలర్లు శరత్, గెంబలి**

బొబ్బిలి, ఏప్రిల్ 02: మేజర్ న్యూస్:

విజయనగరం జిల్లా బొబ్బిలి పురపాలక సంఘం చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు అనుమతి ఇవ్వాలని బుధవారం జిల్లా కలెక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను కలెక్టర్ ఛాంబర్ లో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్ రాంబర్కి శరత్, మున్సిపల్ టిడిపి ఫోర్ లీడర్ గెంబలి శ్రీనివాసరావు పలువురు కౌన్సిలర్లు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు మాట్లాడుతూ వైసిపి మున్సిపల్ చైర్మన్ సావు మురళీకృష్ణ పై ఆయన పార్టీ సభ్యులే వ్యతిరేకించారని తెలిపారు. పట్టణంలో గత నాలుగేళ్ల అభివృద్ధి లేకపోవడంతో వైసీపీ కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ సహకారం అడిగారని తెలిపారు. గత మున్సిపల్ ఎన్నికలలో వైసిపి 19 స్థానాల్లోనూ టిడిపి ప్రతి స్థానాల్లోనూ స్వతంత్ర అభ్యర్థి ఒక స్థానంలోనూ విజయం సాధించారని అవిశ్వాస నోటీసు ఇచ్చేందుకు కనీసం 16 మంది సభ్యులు సంతకాలు చేయవలసి ఉందని అయితే టిడిపి నుంచి పదిమంది వైసీపీ నుంచి పదిమంది కౌన్సిలర్లు సంతకాలు చేయడంతో అవిశ్వాస తీర్మానానికి ప్రవేశపెట్టేందుకు జిల్లా కలెక్టర్ అనుమతి కోరామని తెలిపారు. త్వరలోనే జిల్లా కలెక్టర్ అన్ని విషయాలను పరిశీలించి అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు అనుమతిస్తారని తాము భావిస్తున్నట్లు తెలిపారు.

## మొక్క జొన్న పంటపై రైతులకు అవగాహన

**ఏరువాక కేంద్రం విజయనగరం జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కెల్లా లక్ష్మణరావు:**



బొబ్బిలిరూరల్ ఏప్రిల్ 02: మేజర్ న్యూస్: మండలంలోని మెట్టవలస రైతు సేవా కేంద్రాన్ని ఏరువాక జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కెల్లా లక్ష్మణరావు సందర్శించి ప్రధానంగా వరి మరియు మొక్కజొన్న పంటలు పండించే రైతులతో ముఖాముఖి గా బుధవారం రైతుల తో చర్చించినట్లు తెలిపారు. ఈ రెండు పంటలు పండించుటలో రైతులు ఆచరిస్తున్న విధానాలను మరియు వారు చేసే పద్ధతులు రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి సూచనలు సలహాలకు అనుగుణంగా ఉన్నవా లేదా సోషల్ మీడియా టీవీ మరియు పేపర్ వంటి సాధనాలను అనుసరిస్తూ చేస్తున్నారా. దీని ద్వారా రైతులు దిగుబడులు పెంచుకొనుటలో ఎదుర్కొంటున్న టువంటి ప్రాథమిక సమస్యలు వాటిని ఏ విధంగా అధిగమిస్తున్నారనేటువంటి విషయాలు పై రైతులకు సూచనలు సలహాలు ఇస్తూ పలు సూచన చేయడం జరిగినది. అదేవిధంగా రవి పంట కాలములో చేసిన పంట నమోదు కార్య క్రమానికి సంబంధించి ఫిజికల్ అక్నోలెడ్జ్మెంట్లు. రైతులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్ర మంలో మెట్టవలస మరియు గొర్ల సీతారాంపురం రైతులు పాల్గొన్నారు అదేవిధంగా ఏడీ మజ్జి శ్యాం సుందర్, గ్రామ వ్యవసాయ సహాయకులు బి రాజశేఖర్ తదితరులు పాల్గొనడం జరిగినది

## ఫోక్సో కేసులో నిందినికి శిక్ష

రామభద్రపురం,ఏప్రియల్ 2 (మేజర్ న్యూస్ మండల పరిధిలోని ఆరికతోట గ్రామానికి చెందిన కనకల వేంకటేశ్వరరావు కుమారుడు రమేష్ కు ఫోక్సో కేసులో జిల్లా స్పెషల్ కోర్టు మెజిస్ట్రేట్ కే.నాగమణి మూడు సంవత్సరాల జైలు,పదకొండు వేల రూపాయలు జరిమానా విధించినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ ఏయస్ఐ ఆర్ అప్పారావు తెలిపారు.2021లో ఆరికతోట గ్రామంలో బాలికను వేధించినట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు 284/21 కేసు నమోదయ్యిందని,ఆ ఫోక్సో కేసులో ఈ రోజు నిందితుడికి శిక్ష విధించారని తెలిపారు.